# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 7

బుధవారం, జూన్ 7, 2023

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## ఎలాన్ మాస్కా... మజాకా



**న్యూయార్క్, జూన్ 6, (వాయిస్ టుడే):** ట్విట్టర్ ను కొనుగోలు చేసిన తర్వాత ఎలాన్ మస్క్ సంపదలో క్షీణత మొదలైంది. దీంతో ప్రపంచ కుబేరుడి స్థానం దిగజారిపోయింది. కానీ ఎవరూ ఊహించని విధంగా మళ్లీ ఎలోన్ మస్క్ ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడైన వ్యాపారవేత్త అయ్యాడు. ఇప్పుడు అతను 200 రోజుల క్రితం ఉన్న సంపద రికార్డును తానే ఈజీగా దాటేశాడు. అవును, ఎలాన్ మస్క్ సంపద 200 బిలియన్ డాలర్లు దాటింది. గతేడాది నవంబర్ 1న ఇదే సంఖ్య అతని పేరుమీద ఉంది. ఆ తర్వాత అతని సంపదలో స్థిరమైన క్షీణత నమోదైంది. అదే సమయంలో, అతని సంపద ఐదు నెలల్లో 78 బిలియన్ డాలర్లు పెరిగింది. ఈ సంపద స్ట్రైక్ రేట్ పెరగడం చూసి ప్రపంచంలోని ప్రతి ఒక్కరూ ఆశ్చర్యపోతున్నారు. ట్విట్టర్‌ని కొనుగోలు చేసిన తర్వాత అతని సంపద క్షీణించడంతో.. అతను ఇంత త్వరగా కోలుకుంటాడని ఎవరూ ఊహించలేదు.



## పోలవరానికి కేంద్రం నిధులు

**విజయవాడ, జూన్ 6, (వాయిస్ టుడే):** పోలవరం ప్రాజెక్టుకుపై కేంద్రం మరో శుభవార్త చెప్పింది. 12,911.15 కోట్ల రూపాయల నిధులు విడుదల చేయడానికి ఓకే చెప్పింది. విభాగాల వారీగా పెట్టే పరిమితులను తొలగించింది. ఇప్పుడు ఇచ్చిన నిధులు ఎక్కడైనా ఖర్చు పెట్టుకోవచ్చు. 2013–14 ధరల ప్రకారం చూస్తే ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.20,398.61 కోట్లే అవుతుంది. కానీ కొత్త భూసేకరణ చట్టం ప్రకారం పునరావాసానికే భారీ ఖర్చు అవుతుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మొదటి నుంచి వాదిస్తోంది. అందుకే తాజా రేట్ల ప్రకారమే నిధులు ఇవ్వాలని కోరుతూ వచ్చింది. అలా చేయకుంటే

- మిగతా 2వ పేజీలో






## రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించండి

**హైదరాబాద్, జూన్ 6, (వాయిస్ టుడే):** రేషన్ డీలర్ల సమ్మె వల్ల పేద ప్రజలు తీవ్రమైన ఇబ్బంది పడుతున్నారని, పేదలకు బియ్యం అందించలేని దుస్థితి ఏర్పడిందని, రాష్ట్రంలో 91 లక్షల కుటుంబాలకు రేషన్ నిలిచిపోయిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ తీవ్రంగా మండిపడ్డారు. రేషన్ డీలర్ల న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఏళ్ల తరబడి వాళ్ల సమస్యలను పరిష్కరించకపోవడం సిగ్గు చేటు. రేషన్ డీలర్లను పిలిచి మాట్లాడే తీరిక ముఖ్యమంత్రికి లేకపోవడం బాధాకరమన్నారు. మే 22న సమ్మె నోటీస్ ఇచ్చిన తరువాత వాళ్ల సమస్యలన్నీ పరిష్కారిస్తామని, ఈ మేరకు జూన్ ఫస్టన జీవోలను

- మిగతా 2వ పేజీలో



## పోలవరం పనులు పరిశీలించిన జగన్

**ఏలూరు, జూన్ 6, (వాయిస్ టుడే):** పోలవరం ప్రాజెక్ట్ ప్రాంతంలో సీఎం జగన్ పర్యటిస్తున్నారు. ఉదయం తాడేపల్లి నివాసం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో ప్రాజెక్టు ఏరియాకు చేరుకున్నారు. అక్కడ నుంచి ఏరియల్ సర్వే చేపట్టారు. ఏరియల్ సర్వే ద్వారా పోలవరం పనులను పరిశీలించారు.రెండుసార్లు ప్రాజెక్టు ప్రాంతంలో హెలికాప్టర్‌లో తిరిగిన సీఎం జగన్ పనులు తీరును పరిశీలించారు. గతం కంటే భిన్నంగా ఏం జరిగిందనే విషయంపై ఆరా తీశారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. క్షేత్రస్థాయిలో పనులు పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. పోలవరం ప్రాజెక్టులో స్పిల్‌వే ఎగువన ఎడమ వైపున నిర్మిస్తున్న గైడ్‌బండ్ కుంగిపోయిందన్న వార్తలు

- మిగతా 2వ పేజీలో



## పరిహారం అందలేదు

**మహబూబ్ నగర్, జూన్ 6, (వాయిస్ టుడే):** సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర నేడు నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం సిద్దాపూర్ గ్రామ శివారులోని మర్లపాడ్ తండాకు చేరుకున్న సందర్భంగా రోడ్డు పక్కనే గ్రామస్తులు భట్టి విక్రమార్కకు స్వాగతం పలికారు. నక్కల గండి రిజర్వాయర్ ప్రాజెక్టు కింద తమ భూములు కోల్పోతే అక్కడి నుంచి ఇక్కడికి పొట్ట చేత పట్టుకొని వచ్చి గుడిసెలు వేసుకొని బతుకుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రెడ్యానాయక్ మాట్లాడుతూ నక్కలగండి ప్రాజెక్టు కింద 20 ఎకరాల భూమి మునిగిపోతే వారు ఇచ్చిన పరిహారం డబ్బులకు ఇక్కడ నాలుగు ఎకరాలు మాత్రమే వచ్చిందని అన్నారు. భూమి కొనుగోలు చేసుకొన్న ఇక్కడనే

- మిగతా 2వ పేజీలో

## 5 రోజులు వానలు... చల్లటి కబురు చెప్పిన ఐఎండీ

**హైదరాబాద్, జూన్ 6, (వాయిస్ టుడే):** తెలంగాణ రాగల ఐదు రోజుల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. అదే సమయంలో పలు జిల్లాల్లో అక్కడక్కడ వడగాలులు వీచే సూచనలున్నాయని పేర్కొంది. మంగళవారం నుంచి బుధవారం ఉదయం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి, భద్రాద్రి

- మిగతా 2వ పేజీలో

## తెలంగాణ రాజకీయాలు
# కాంగ్రెస్‌కు సంకటం



**బీఆర్ఎస్, బీజేపీ తెర వెనుక పొత్తుపై క్లారిటీ**

**రెండు పార్టీలకూ లక్ష్యంగా కాంగ్రెస్**

**టీడీపీ ఓట్లకు కూడా గాలం వేస్తున్న బీజేపీ అధిష్టానం**

**ఈ వ్యూహాలను కాంగ్రెస్ తట్టుకుంటుందా? అనే సందేహాలు**

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారిపోతున్నాయి. నిన్నటి వరకు ఉప్పు, నిప్పులా ఉన్న బీఆర్ఎస్, బీజేపీల మధ్య రహస్య ఒప్పందాలు కుదిరాయనేది బహిరంగ రహస్యంగా మారింది. బీజేపీ అధిష్టానం సైతం.. తెలంగాణలో ఎట్టి పరిస్థితుల్లోనైనా తన ఉనికి కాపాడుకునేందుకు అన్ని మార్గాలు అన్వేషిస్తోంది. దీంతో.. ఎంతో కాలంగా దూరం పెట్టిన టీడీపీ అధినేత చంద్రబాబును అమిత్‌షా, నడ్డాలు హుటాహుటిగా ఢిల్లీకి పిలిపించుకుని.. తెలంగాణలో టీడీపీతో పొత్తు దిశగా.. ఆ పార్టీ ఓట్లను తమ పార్టీకి మళ్లించే విధంగా చర్చలు జరిపినట్లు కూడా తెలుస్తోంది. ఈ మొత్తం పరిణామాలతో.. వచ్చే ఎన్నికల్లో ఈ వ్యూహాలను ఎలా ఎదుర్కోవాలనేది కాంగ్రెస్ పార్టీకి అతి పెద్ద సవాలుగా మారింది.

### కాంగ్రెస్ రాకూడదు.. అంతే

బీజేపీ, బీఆర్ఎస్‌లు తెర వెనుక పొత్తుల జరిగితే.. దానికి ప్రధాన కారణం.. ఈ రెండు పార్టీల లక్ష్యం కాంగ్రెస్ పార్టీ కావడమే. ఇటీవల కాలంలో జాతీయ స్థాయిలో కాంగ్రెస్ కొంత దూసుకెళ్తున్న విషయం తెలిసిందే. తాజాగా కర్నాటక ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ హవాను స్పష్టం చేశాయి. దీంతో.. దక్షిణాదిలో పాగా వేయాలనుకుంటున్న బీజేపీకి కంటి మీద కునుకు కరువైంది. ఇదే సమయంలో.. అధికార బీజేపీ పార్టీకి.. ఢిల్లీ లిక్కర్ స్కామ్ గుర్తొచ్చినట్లు.. అందులో బీఆర్ఎస్ అధినేత కూతురు కవిత పాత్రను బూచిగా చూపిస్తూ.. బీఆర్ఎస్‌ను బలవంతంగా తమ దారికి తెచ్చుకునట్లు రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అటు బీఆర్ఎస్ కూడా కాంగ్రెస్ పార్టీని బద్ధ విరోధిగా భావిస్తూ.. అదే సమయంలో కవిత భవిష్యత్తును పరిగణనలోకి తీసుకుని బీజేపీతో కలిసి కాంగ్రెస్‌ను కనుమరుగు చేసేందుకు ముందుకు వచ్చినట్లు విశ్లేషకుల అభిప్రాయం.

### అనుకూలంగా మార్చుకుంటే.. కాంగ్రెస్‌కు మంచి రోజులు

ఈ పరిణామాలను కాంగ్రెస్ పార్టీ అనుకూలంగా మలచుకుంటే.. ఆ పార్టీకి తప్పకుండా మంచి రోజులు వస్తాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. రాష్ట్రంలో ఓటర్లలో దాదాపు సగం మంది యువతే ఉన్నారు. వారు ఈ రాజకీయ క్రీడలతో విసిగి.. తమకు భరోసా కల్పించే పార్టీ కోసం ఎదురు చూస్తున్నారు. అదే విధంగా గ్రామ, నియోజకవర్గ స్థాయిలలో సైతం.. మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి వర్గాల్లోనూ బీఆర్ఎస్ నేతల పోకడలు, ప్రభుత్వ విధానాలు, అవినీతిపై అసమ్మతి మొదలైంది. వీటన్నిటినీ కాంగ్రెస్ తనకు అనుకూలంగా మలచుకుని..

- మిగతా 2వ పేజీలో

**జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షల్లో స్మార్ట్ కాపీయింగ్** - 2లో

**ఏపీ బీజేపీ ఎస్సీ మోర్చా దేవానంద్‌పై ఢిల్లీలో కేసులు** - 2లో

**భక్తుల సౌకర్యార్థం బ్యాటరీ వాహనాలు** - 2లో



# ధరణితో.. రైతే రాజు

## రైతు బొటన వేలుకే రికార్డులు మార్చే అధికారం: సీఎం కేసీఆర్

**నాగర్‌కర్నూల్:** రైతు పేరిట ఉన్న భూమి మార్చేందుకు ఇప్పుడు ఎమ్మార్వో, మంత్రి, చివరకు ముఖ్యమంత్రికి కూడా అధికారం లేదని, ధరణితో కేవలం రైతు బొటన వేలికే భూముల రికార్డులు మార్చే అధికారం ఇచ్చామని రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు అన్నారు. ధరణి తీసేస్తే రైతులు మళ్లీ పంట డబ్బుల కోసం చిట్టీలు పట్టుకుని సేట్ల చుట్టూ తిరగాల్సి వస్తుందని చెప్పారు. ప్రభుత్వం తెచ్చిన ధరణి మూలంగానే రైతుబంధు కింద పెట్టుబడి సాయం, రైతు చనిపోతే రూ.5 లక్షలు, వడ్లు అమ్మితే పంట డబ్బులు వెంటనే అందుతున్నాయని తెలిపారు. మంగళవారం నాగర్‌కర్నూల్‌లో నిర్వహించిన ప్రగతి నివేదన సభలో సీఎం మాట్లాడారు.

### ధరణి లేకుంటే ఎన్ని పంచాయతీలయ్యేవో..

'ప్రపంచంలో ఎక్కడినుంచైనా బటన్ నొక్కి రైతు తన పేరిట ఉన్న భూమిని చూసుకునే చక్కని సదుపాయం



ధరణి కల్పించింది. ధరణి లేకుంటే కోట్ల రూపాయలు పలుకుతున్న భూములతో ఎన్ని పంచాయతీలు, పోలీసు కేసులు, మర్డర్లు అయ్యేవో ఆలోచించాలి. ధరణిని బంగాళాఖాతంలో పడేయాలన్న కాంగ్రెస్ నేతలకు ఇదంతా ఇష్టం లేదు. అందువల్ల వారినే బంగాళాఖాతంలో పడేయాలి. కాంగ్రెస్ మాటలు

- మిగతా 2వ పేజీలో

## దేశానికే తెలంగాణ పాఠాలు:కేటీఆర్

**చౌటుప్పల్:** ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడితే అన్ని రంగాల్లో అంధకారం అలుముకుంటుందని ఎంతోమంది అవహేళన చేశారని, కానీ తెలంగాణ నేడు భారతదేశానికే పాఠాలు నేర్పే స్థాయికి ఎదిగిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు శాఖ మంత్రి కేటీ రామారావు చెప్పారు. విభజన జరిగితే పరిశ్రమలు తరలిపోతాయి, పెట్టుబడులు ఆగిపోతాయన్న వ్యక్తులు ఇప్పుడు ఎక్కడికి వెళ్లారని ఆయన ప్రశ్నించారు. దేశ జనాభాలో 3 శాతం కంటే తక్కువ కలిగిన తెలంగాణ రాష్ట్రం 30 శాతం జాతీయ పంచాయతీ అవార్డులను కైవసం చేసుకోవడం అభివృద్ధికి నిదర్శనమని అన్నారు. పట్టణాలకు




- మిగతా 2వ పేజీలో


## కాంగ్రెస్ గూటికే జూపల్లి, పొంగులేటీ



**హైదరాబాద్. జూన్ 6, (వాయిస్ టుడే):** కొద్దిరోజులుగా తెలంగాణ రాజకీయాల్లో చర్చగా మారారు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు. పొంగులేటిది ఉమ్మడి ఖమ్మం జిల్లా అయితే.. జూపల్లిది ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా. ఈ ఇద్దరు నేతలు బీఆర్ఎస్ నుంచి వేటు వేశారు. అప్పటి నుంచి పొంగులేటి, జూపల్లి ఏ పార్టీలోకి వెళ్తారు..? వీళ్ల రాజకీయ 2లో

## తెలంగాణపై బీజేపీ స్పెషల్ ఫోకస్..

### ఖమ్మంలో అమిత్ షా.. నాగర్ కర్నూల్‌లో జేపీ నడ్డా




**హైదరాబాద్, జూన్ 6, (వాయిస్ టుడే):** కమలం పార్టీ.. ఆపరేషన్ మిషన్ సౌత్ స్టార్ట్ చేసింది. కర్నాటక ఎన్నికల తర్వాత.. ఇక తెలంగాణ నుంచే దండయాత్ర మొదలు పెట్టింది. రెండు సీట్లతో ప్రయాణం మొదలు పెట్టి.. రాజకీయాల్లో వన్ అండ్ ఓన్లీగా మారుతోంది బీజేపీ. ఉత్తరాది రాష్ట్రాల్లో విజయయాత్ర సాగిస్తోంది. పశ్చిమాన పట్టు సాధించింది. ఈశాన్య రాష్ట్రాలను ఒడిసి పట్టుకుంది. కమలానికి ఏదైనా అసంతృప్తి ఉంది అంటే.. అది దక్షిణాది రాష్ట్రాలతోనే.. కేవలం ఈ రాష్ట్రాల్లోనూ ఇప్పటివరకూ 2లో

## నగ్నత్వం వేరు... అశ్లీలత వేరు

**తిరువనంతపురం, జూన్ 6, (వాయిస్ టుడే):** మహిళా హక్కుల కార్యకర్త రెహానా ఫాతిమాపై నమోదైన పోక్సో కేసును కేరళ హైకోర్టు కొట్టివేసింది. మహిళల నగ్న శరీరంపై బొమ్మలు వేయడం అన్ని సందర్భాల్లోనూ అశ్లీలంగా, లైంగికంగా భావించరాదని కోర్టు పేర్కొంది. తల్లి తన శరీరాన్ని కాన్వాస్‌గా మార్చుకుని తన పిల్లలకు రంగులు వేయడంలో తప్పేమీ లేదన్నారు. ఆడ, మగ శరీరాలను, నగ్నత్వాన్ని వేర్వేరుగా చూడటం తప్పుపట్టింది. పులికాలి, తెయ్యం వంటి సంప్రదాయ వేడుకల్లో పురుషులపై దేహాన్ని చిత్రించడాన్ని సమాజం 2లో

## రూ.లక్ష సాయానికి దరఖాస్తులు షురూ..

### ఆన్‌లైన్‌లో దరఖాస్తుల వెబ్‌సైట్‌ను ప్రారంభించిన మంత్రి గంగుల




**హైదరాబాద్:** తాజాగా రాష్ట్ర ప్రభుత్వం మరో విప్లవాత్మక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. విశ్వబ్రాహ్మణ, నాయీ బ్రాహ్మణ, రజక, కుమ్మరి, మేదరి వంటి కులవృత్తులు, చేతివృత్తులనే నమ్ముకొని జీవిస్తున్న వారికి రూ.లక్ష వరకు ఆర్థిక సాయం అందించాలని గత నెలలో జరిగిన కేబినెట్‌లో నిర్ణయించింది. ఇందుకు విధివిధానాలను వేగంగా రూపొందించి, లబ్ధిదారులను ఎంపిక చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ నేపథ్యంలో వెనుకబడిన వర్గాల కులవృత్తులు, చేతివృత్తులకు రూ. లక్ష ఆర్థిక సాయం అందించే ప్రక్రియ మొదలైంది. ఇందుకోసం 2లో

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
బుధవారం 7 జూన్ 2023

## పోలవరానికి కేంద్రం నిధులు

(మొదటి పేజీ తరువాయి)

ప్రాజెక్టు నిర్మాణం సాధ్యపడదని కూడా రాష్ట్ర ప్రభుత్వాధికారులు కేంద్రానికి నివేదకలు ఇచ్చారు. ఈ మేరకు కేంద్ర జల సంఘానికి చెందిన టీఏసీ కూడా 2017-18 ధరల ప్రకారం 55,656.87 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనాలు కూడా వేసింది. అయితే కేంద్రం మాత్రం దీనిపై మెలికె వేస్తోంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఖర్చు పెడుతూ వెళ్లింది. దీంతో కేంద్రం నుంచి నిధులు రాకపోవడంతో ప్రాజెక్టు పనుల వేగం మందగించింది. ఇప్పటి వరకు చేసిన వ్యయాన్ని కూడా రీయింబర్స్ చేయాలని కోరింది. అయితే రీయింబర్స్‌మెంట్ విభాగాల వారీగా కాకుండా మొత్తం ప్రాజెక్టు వ్యయాన్ని పరిగణలోకి తీసుకొని ఇవ్వాలి కోరుతూ వచ్చింది ప్రభుత్వం. వీటన్నింటిపై సానుకూలంగా స్పందించిన కేంద్రం పోలవరం ప్రాజెక్టు డ్యాం 41.15 మీటర్ల నిర్మాణానికి అయ్యే ఖర్చు నిధులు విడుదలకు ఓకే చెప్పింది. దీనికి 10,911.15 కోట్లు ఖర్చు అవుతుందని గతంలోనే ఏపీ ప్రతిపాదించింది. తర్వాత మేలో వాటిని రివైజ్ చేసి డయాఫ్రం వాల్ రిపేర్, ప్రధాన డ్యాంలో పడ్డ గుంతలు పూడ్చే నిధులతో కలిపి రూ.16,952.07 కోట్లు అవసరమని లెక్కలు చెప్పారు. కేంద్రం మాత్రం పాత అంచనాలతోనే ప్రాజెక్టు కోసం రూ.10,911.15 కోట్లు, డయాఫ్రం వాల్ ఇతర పనులకు రూ.2,000 కోట్లు ఇచ్చేందుకు ఓకే చెప్పింది. మొత్తం కలిపి రూ.12,911.15 కోట్లకు ఆర్థికశాఖ వ్యయ నియంత్రణ విభాగం ఆమోదించింది. మార్చి 4, 5 తేదీల్లో కేంద్రజల వనరుల మంత్రి షెకావత్, ఇతర అధికారులు, నిపుణులు ప్రాజెక్టును సందర్శించారు. సీడబ్ల్యూసీ, డీడీఆర్పీ, ఎన్‌హెచ్‌పీసీ, సీడబ్ల్యూపీఆర్ఎస్ నిపుణుల బృందం పరిశీలించి కేంద్ర జలశక్తి శాఖకు నివేదికలు సమర్పించాయి. ఈ నిధులపై పరిమితి విధించబోమని కేంద్ర ఆర్థికశాఖ తేల్చిచెప్పింది. ఈ అదనపు నిధులు ఏ విభాగం పరిధిలోనైనా ఖర్చు చేసుకునేందుకు వీలు కల్పించింది.

## రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించండి

(మొదటి పేజీ తరువాయి)

విడుదల చేస్తామని హామీ ఇచ్చినా.. నేటికీ ఒక్క జీవో కూడా విడుదల చేయకపోవడం సిగ్గు చేటని తీవ్రంగా మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం, ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేకపోవడంవల్లే రేషన్ డీలర్లు సమ్మె చేయాల్సి వచ్చింది. రేషన్ డీలర్ల సమ్మె వల్ల పేద ప్రజలు తీవ్రమైన ఇబ్బంది పడుతున్నారు. పేదలకు బియ్యం అందించలేని దుస్థితి ఏర్పడింది. రాష్ట్రంలో 91 లక్షల కుటుంబాలకు రేషన్ నిలిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ డీలర్లకు ఇచ్చే కమీషన్‌లో సగం మొత్తాన్ని కేంద్రమే చెల్లిస్తోందని అన్నారు. ప్రతి 3 నెలలకు ఒకసారి కేంద్రం ఠంచన్‌గా కమీషన్ సొమ్మును రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లిస్తోందని తెలిపారు. అయినా ఆ సొమ్మును డీలర్లకు ఇవ్వకుండా సొంత అవసరాలకు వాడుకుంటూ డీలర్లకు సకాలంలో చెల్లించకపోవడం దుర్మార్గమన్నారు. వడ్ల కొనుగోలు విషయంలోనూ రాష్ట్ర ప్రభుత్వం అడుగడుగునా అలసత్వం వహిస్తూ రైతులతో చెలగాటమాడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వడ్ల కొనుగోలుకయ్యే సొమ్మునంతా కేంద్రమే చెల్లిస్తోందని తెలిపారు. వడ్లను సేకరించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కమీషన్ కూడా ఇస్తోందని తెలిపారు. ఇప్పటికైనా రేషన్ డీలర్ల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పంతాలు పట్టింపులకు పోయి సమ్మెను పరిష్కరించకుండా పేదల నోటికాడ మద్దను లాక్కోవాలని చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పోలవరం పనులు పరిశీలించిన జగన్

(మొదటి పేజీ తరువాయి)

వస్తున్నాయి. అధికారికంగా దనిపై ఎలాంటి ప్రకటన రాలేదు. దాదాపు 500 మీటర్ల పొడవున దిగువ నుంచి సుమారు 26 మీటర్ల ఎత్తున ఈ గైడ్‌బండ్‌ను నిర్మించారు. ఏడాది నుంచి చేస్తున్న పనులు ఫైనల్ దశకు వస్తున్న టైంలో గైడ్‌బండ్ మధ్యలో క్రాక్స్ వచ్చాయని తెలుస్తోంది. ఇది అప్రోచ్ ఛానల్ వైపునకు కుంగి పోయిందని వార్తలు విని పిస్తున్నాయి. అధికారులు ఈ విషయాన్ని పోలవరం ప్రాజెక్టు అథారిటీకి తెలియ జేశారు. గైడ్‌బండ్ ఎలా కుంగింది కారణాలు ఏంటనే విషయంపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది.

## పరిహారం అందలేదు

(మొదటి పేజీ తరువాయి)

గుడిసెలు వేసుకొని వ్యవసాయం చేసుకుంటున్నట్లు చెప్పారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద తమకు ఎలాంటి పరిహారం రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గాలికి బల బల, వానకు వల వల, ఎండకు ఎండిపోతున్నామని వారి గుడిసెలను చూపిస్తూ కన్నీరు మునీరుగా విలపించారు. ఇదీలా ఉండగా మన్నెవారిపల్లి గ్రామ శివారులో నక్కలగండి ప్రాజెక్టులో మా అందరికీ సంబంధించిన 40 ఎకరాల భూమి మునిగిపోయింది. తాత, ముత్తాతల నుంచి 105 సంవత్సరాలుగా ఆ భూమిలో కాస్తులో మేమే ఉన్నాం. ఈ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి వల్ల మా భూములు గోవింద్ రెడ్డి పేరుపైన రావడంతో ఆయన వారసులు వచ్చి మా భూమి అంటూ కేసులు వేసి మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కెసిఆర్ సారు ధరణీ తెచ్చి మా నోట్లు మన్ను కొట్టిండు. కాయ కష్టం చేసుకుని బతికే వాళ్ళం మాకు ఈ కేసులు అంటే ఏంటో తెలియదు. మా భూములు మాకు ఇప్పించండి అంటూ భట్టి విక్రమార్కను చేతులు పట్టుకుని బోరున విలపించారు.

## 5 రోజులు వానలు... చల్లటి కబురు చెప్పిన ఐఎండీ

(మొదటి పేజీ తరువాయి)

కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, రంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ వడగాలులు వీస్తాయని పేర్కొంది. బుధవారం నుంచి శనివారం వరకు రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయని తెలిపింది. అలాగే బుధవారం ఆసిఫాబాద్, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో వడగాలు వీస్తాయని పేర్కొంది. గురువారంఆసిఫాబాద్, మంచిర్యాల, కరీం నగర్, పెద్దపల్లి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో, శుక్రవారం ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో.. శనివారం ఖమ్మం, నల్గొండ, సూర్యా పేటలో వడగాలులు వీచే అవకాశాలున్నాయన్న వాతావరణ శాఖ ఈ మేరకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

## దేశానికే తెలంగాణ పాఠాలు: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించి 26 స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు కూడా లభించాయని తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలోని గ్రీన్ ఇండస్ట్రియల్ పార్కులో మంగళవారం జరిగిన పలు కార్యక్రమాల్లో రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డితో కలిసి మంత్రి పాల్గొన్నారు. 106 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న టాయ్స్ పార్కుకు భూమి పూజ చేశారు. పార్కులో నిర్మాణాలు పూర్తి చేసుకున్న 51 కంపెనీల ఉత్పత్తులను ప్రారంభించారు. రూ.41 కోట్లతో నిర్మించిన కామన్ ఫెసిలిటీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవంలో కేటీఆర్ ప్రసంగించారు. గుజరాత్ లాంటి రాష్ట్రంలో కూడా నేడు సైతం కరెంటు కోతలు ఉన్నాయన్నారు. కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం పర్యావరణం, పారిశ్రామిక రంగాల్లో అద్భుతమైన ప్రగతి సాధించిందన్నారు. ఇక్కడి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో స్థానిక యువతకు శిక్షణ అందించి ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇక్కడి టాయ్స్ పార్కు ద్వారా రూ.190 కోట్ల పెట్టుబడి లభించడంతో పాటు 2,900 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, టీఎస్ఐఐసీ చైర్మన్ గ్యాదరి బాలమల్లు, భువనగిరి జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్.రమణ, ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, పైళ్ల శేఖర్‌రెడ్డి, గాదరి కిషోర్‌కుమార్, చిరుమర్తి లింగయ్య, ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, యాదాద్రి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాజకీయాలు.. కాంగ్రెస్‌కు సంకటం..

(మొదటి పేజీ తరువాయి)

ఆయా వర్గాల మద్దతు చూరగొనేలా అడుగులు వేస్తే.. కచ్చితంగా పార్టీకి రానున్న ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు వస్తాయనే అభిప్రాయాలు సైతం వినిపిస్తున్నాయి.

**క్షేత్ర స్థాయి చర్యల ఆవశ్యకత:** ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి ఎదురవుతున్న పరిస్థితిని పరిశీలిస్తే.. ఆ పార్టీ ఇంకా పెద్ద ఎత్తున క్షేత్ర స్థాయి చర్యలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఉందని అంటున్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటును సమీకృతం చేసేలా అన్ని నియోజకవర్గాల్లో.. పార్టీ నేతలు కృషి చేయాల్సి ఉంటుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. 'రాష్ట్ర స్థాయి నాయకుల్లో నలుగురైదుగురు మినహా మిగతా నాయకులు ప్రజలకు యాదిలోకి కూడా రావడం లేదు. దీన్ని పార్టీ వర్గాలు గుర్తించాలి. కర్నాటక ఫలితాలు ఇక్కడ కూడా పునరావృతం అవుతాయని చెప్పుకుంటున్న నేతలు గాంధీభవన్‌కే పరిమితమైతే.. పరిస్థితులు తిరగబడతాయి. దీన్ని పార్టీ రాష్ట్ర నేతలు గుర్తించాలి. దానికి అనుగుణంగా.. అంతర్గత విభేదాలను వీడి.. నాయకులందరూ ఏకతాటిపై పోరు సాగించాల్సిన ఆవశ్యకత పార్టీకి ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎంతో అవసరం' అని విశ్లేషకులు అంటున్నారు.

**పరిస్థితి అర్థమైన బీజేపీ:** ప్రస్తుతం రాష్ట్రంలో బీజేపీకి తాను ఊహించుకున్న స్థాయిలో పరిస్థితులు అనుకూలంగా లేవు. ఈ విషయాన్ని అధిష్టానం గుర్తించింది. అందుకే అటు బీఆర్ఎస్, ఇటు టీడీపీలతో కలిసి నడిచేందుకు సిద్ధమైంది. అంతేకాకుండా.. ఆ పార్టీ జాతీయ స్థాయి నేతలు సైతం తరచుగా రాష్ట్రంలో పర్యటిస్తూ పార్టీ ఉనికిని కాపాడేందుకు కృషి చేస్తున్నారు. ఇదే పంథాను కాంగ్రెస్ కూడా పాటించాలనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. రాహుల్, ప్రియాంక గాంధీ, ఇతర జాతీయ స్థాయి నాయకులతో సభలు, సమావేశాలు నిర్వహిస్తూ.. పార్టీ ఉనికిని కాపాడుకో వాల్సిన ఆవశ్యకత ఉందనే అభిప్రాయాలు సైతం వినిపిస్తున్నాయి.

**చేరికల దిశగా దృష్టి పెడితే:** కాంగ్రెస్ పార్టీ విషయంలో రాజకీయ విశ్లేషకుల నుంచి వస్తున్న సూచనల్లో ప్రధానమైంది.. ఇతర పార్టీల్లో ప్రభావశీలురైన నేతలను తమ పార్టీలో చేర్చుకునే దిశగా వ్యూహాలు అమలు చేయాలనేది. బీజేపీ, బీఆర్ఎస్ రహస్య ఒప్పందంతో.. బీజేపీలో చేరాలనుకుంటున్న పలువురు నేతలు డోలాయమానంలో ఉన్నారు. దీన్ని కాంగ్రెస్ తమకు అనుకూలంగా మలచుకోవాలి. ఏ పార్టీ చేరాలో అర్థం కాని స్థితిలో ఉన్న మాస్ లీడర్లను తమ పార్టీలోకి రప్పించే దిశగా వ్యూహ రచన చేస్తే కాంగ్రెస్‌కు కలిసొస్తుందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. పొంగులేటి, జూపల్లి వంటి నేతలు రాజకీయ అడుగులపై డైలమాలో పడ్డారు. వారు బీజేపీలో చేరడం దాదాపు ఖరారైనా.. బీఆర్ఎస్‌తో ఆ పార్టీ కలవబోతుందనే సమాచారంతో వెనకడుగు వేశారు. ఇలాంటి నేతలను కాంగ్రెస్ చేజిక్కించుకుంటే.. ఆ నేతలకంటూ ప్రత్యేకంగా ఉన్న ఓటు బ్యాంకును కూడా సొంతం చేసుకునే వీలుంటుందని అంటున్నారు. అంతకాకుండా.. బీజేపీలోకి వెళ్లిన పలువురు కీలక నేతలు సైతం అక్కడ పరిస్థితుల్లో ఇమడలేక.. తిరిగి సొంత పార్టీ బీఆర్ఎస్‌లోకి వెళ్లలేక మానసిక సంఘర్షణకు లోనవుతున్నారు. ఈ నేతలకు కూడా తగిన హామీలిస్తే.. కాంగ్రెస్‌లో అడుగు పెట్టడం ఖాయమని.. ఈ విషయంలో కాంగ్రెస్ వృద్ధ నేతలు పట్టు విడుపు ధోరణితో వ్యవహరిస్తే పార్టీకి మంచిదని విశ్లేషకులు పేర్కొంటున్నారు. అలా కాకుండా.. కాంగ్రెస్ అంటే మాదే అనే ధోరణితో వ్యవహరిస్తే.. చేదు ఫలితాలు చవి చూడాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు. ఈ విషయంలో అధిష్టానం కూడా దృష్టి సారించాలని సూచిస్తున్నారు.

**ఉద్యమ నేతలు అండగా:** కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత పరిస్థితుల్లో.. కలిసొచ్చే పరిణామం.. తెలంగాణ ఉద్యమ సమయంలో చురుగ్గా పాల్గొని ఆ తర్వాత కేసీఆర్ దూరం పెట్టిన ఉద్యమకారులను కాంగ్రెస్ చేరదీయడం. పలువురు ఉద్యమ నేతలు కేసీఆర్ వ్యూహాలను, ఆయన ప్రణాళికలను దగ్గరుండి చూశారు. అలాంటి వారంతా ఇప్పుడు ఆయనకు దూరంగా ఉన్నారు. వారిని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తే ప్రత్యర్థి వ్యూహ ప్రతివ్యూహాలపై స్పష్టమైన అవగాహన ఏర్పరచుకుని దానికి అనుగుణంగా తమ పార్టీ వ్యూహాలను రచించే అవకాశం కాంగ్రెస్‌కు లభిస్తుంది. దీన్ని కూడా వినియోగించుకుంటే.. పార్టీకి కలిసొస్తుందని విశ్లేషకుల అభిప్రాయం.

మొత్తంగా చూస్తే.. ప్రస్తుత, తాజా రాజకీయ పరిణామాలను చూస్తే.. కాంగ్రెస్ వ్యతిరేక పక్షాలు ఏకమవుతున్నాయి. వీటిని ఎదుర్కోవడంలో కాంగ్రెస్ పార్టీ ఏ మాత్రం పొరపాటు చేసినా.. మళ్లీ ప్రజలు చెయ్యిచ్చే ఫలితాలు కనబడతాయని అంటున్నారు.

## కాంగ్రెస్ గూటికే జూపల్లి, పొంగులేటీ

(మొదటి పేజీ తరువాయి)

ప్రయాణం ఏంటి అని విస్తృత చర్చ జరుగుతోంది. ఈ చర్చకు ఎట్టకేలకు ముగింపు పలికే అంశం తెరపైకి వచ్చింది. ఇద్దరూ కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారు. వీరి చేరికకు కాంగ్రెస్‌లో లైన్ క్లియర్ అయ్యిందనే చర్చ ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్. తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో చేరికల జోష్ కనిపిస్తోంది. కర్ణాటక ఎన్నికల తర్వాత ఆ పార్టీపై పాజిటివ్ ధోరణితో నేతలు ఉన్నట్టు అర్థమవుతోంది. తమతోపాటు తమ అనుచరలకు టికెట్లు కేటాయిస్తే చేరేందుకు సిద్ధమని కాంగ్రెస్ అధిష్ఠానంతో చాలా రోజులుగా ఈ ఇద్దరి నేతలు చర్చలు జరుపుతున్నారు. ఈ విషయంపై సుదీర్ఘ మంతనాలు జరిపిన కాంగ్రెస్ అధినాయకత్వం ఓకే చెప్పినట్టు తెలుస్తోంది. అన్నీ అనుకున్నట్టు జరిగితే ఈ మూడో వారంలో కానీ నెలాఖరుకు కానీ జూపల్లి, పొంగులేటి చేరికలు ఉంటాయని అంటున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ అమెరికా టూర్‌లో ఉన్నారు. ఆయన వచ్చిన తర్వాత ఓ డేట్ ఫిక్స్ చేసుకుంటారు. ఆ తర్వాత ఖమ్మంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసి కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు. టీ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి .. ఎవరు పార్టీలోకి వస్తామన్నా తీసుకోవాలని పట్టుదలతో ఉన్నారు. ఆయన ప్రెస్ మీట్లలో నేరుగా పేర్లు పెట్టి మరీ పిలుస్తున్నారు. అయితే పార్టీలో చేర్చుకోవడం వరకూ ఓకే కానీ వారికి టిక్కెట్లు కేటాయించే అంశంలో రేవంత్ రెడ్డి హామీ ఇవ్వలేకపోతున్నారు. టిక్కెట్ల కేటాయింపు ఆయన చేతుల్లో ఉండదు. అందుకే ఆయన పిలుపులకు స్పందించేవారు.. తెర వెనుక చర్చలు జరుపుతున్నారు. టిక్కెట్ల కేటాయింపు విషయంలో హామీ ఇస్తే.. పార్టీ కండువా కప్పుకుంటామని మంతనాలు జరుపుతున్నారు. దీనిపై హామీ దొరికిన వెంటనే పార్టీలో చేరేందుకు ఓకే చెబుతున్నారు. ఇప్పుడు పొంగులేటి, జూపల్లి విషయం లో అదే జరిగిందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నారు. కచ్చితంగా అభ్యర్థిత్వం ఇవ్వాల్సిందే అనుకున్న నేతలు వస్తామంటే కాంగ్రెస్ పార్టీ కూడా పెద్దగా ఆలోచించదని ఈ ఎపిసోడ్‌తో అర్థమైంది. ఎంపీ టిక్కెట్ మీద పోటీ చేయాలంటే ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలోనూ పార్టీని బలో పేతం చేసే అవకాశం ఉండాలని షరతు పెడుతున్నారు. అలాంటి నేతలకుట టిక్కెట్లు ఇచ్చేందుకు రెడీగానే ఉన్నామంటూ హామీ ఇస్తున్నారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఇటీవల నేతలు ఆసక్తి చూపిస్తున్నా రు. చాలా మందితో చర్చలు జరుపుతున్నారు. బీఆర్ఎస్ నుంచి సస్పెన్షన్‌కు గురైన జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి సొంత పార్టీ ఆలోచన చేశారు.

ఎన్నికలకు సమయం దగ్గర పడినందున అలాంటి ప్రయత్నం చేస్తే ఇబ్బందులు ఎదురవుతాయన్న అంచనాలతో ప్లాన్ మార్చారు. అందుకే కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు మొగ్గు చూపారు. అటు బీజేపీ కూడా వీళ్లిద్దర్నీ చేర్చుకునేందుకు ప్రయత్నించి విఫలమైంది. ఆపార్టీ చేరికల కమిటీ ఛైర్మన్ ఈటల రాజేందర్ రంగంలోకి వీళ్లతో మంతనాలు జరిపారు. బీఆర్ఎస్‌తో లోపాయికారి ఒప్పందాలు ఉన్నాయని... అనుకున్నంత బలంగా బీజేపీ లేదన్న కారణాలతో వాళ్లు ఈటల ఆఫర్‌ను తిరస్కరించారు. ఈ సందర్భంగా ఈటల చేసిన కామెంట్స్ వైరల్‌గా మారాయి. లీడర్లు పార్టీలోకి రావాలని తాను ఆహ్వానిస్తుంటే... వాళ్లే తనకు బ్రెయిన్ వాష్ చేస్తున్నారని చెప్పడం సంచలనంగా మారింది. పొంగులేటి, జూపల్లి ఇద్దరికీ టికెట్స్ ఇవ్వడంతోపాటు.. వాళ్ల అనుచరులకు టికెట్ల విషయంలో ప్రాధాన్యత ఇస్తున్నట్టు సమాచారం.

## తెలంగాణపై బీజేపీ స్పెషల్ ఫోకస్..

(మొదటి పేజీ తరువాయి)

అధికారం దక్కించుకోలేకపోయింది. కనీసం చేరువకాలేకపోయింది. అలాంటిది ఇప్పుడు కమలనాథుల స్వరాలు కంచుకంఠంగా వినిపిస్తున్నాయి. రాబోయే ఎన్నికల్లో తెలంగాణ విజయ శంఖారావం పూరించాలనే లక్ష్యంగా ప్లాన్ ఆఫ్ యాక్షన్ మొదలు పెట్టింది. మోదీ 9 ఏండ్ల పాలనలో చేసిన అభివృద్ధిని వివరించేందుకు 'మహాజన్ సంపర్క్ యాత్ర'లను ఎన్నికల శంఖారావ సభలుగా మార్చుకొనేందుకు రెడీ అవుతోంది. ఈ నెలలో నిర్వహించే సభల్లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పాల్గొననున్నారు. జూన్ 15న ఖమ్మంలో జరిగే బహిరంగ సభలో అమిత్ షా ప్రసంగించనున్నారు. 'మహాజన్ సంపర్క్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా జూన్ 25న నాగర్ కర్నూల్‌లో జరిగే బహిరంగ సభలో జేపీ నడ్డా పాల్గొంటారు. నాగర్ కర్నూల్ బహిరంగ సభ ముగిసన తర్వాత కర్నాటక సరిహద్దు సెగ్మెంట్లలోని జహీరాబాద్ సెగ్మెంట్ లో నడ్డా పర్యటించే అవకాశం ఉందని సమాచారం. ఇదే ఈ నెలలో ముగ్గురు బీజేపీ అగ్రనేతలు తెలంగాణలో పర్యటించనున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో దక్షిణ తెలంగాణలో నల్లగొండ లేదా ఖమ్మం జిల్లాలో ఏదో ఒక చోట సభ నిర్వహించాలని పార్టీ వర్గాలు ప్లాన్ చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఇందులో కేంద్రంలో బీజేపీ అధికారం చేపట్టి తొమ్మిదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాని విజయాలను ప్రజలకు వివరించేందుకు బీజేపీ మరో ముందడుగు వేసింది. ప్రధాని ప్రజలకు చేసిన సేవలను వివరించి మరోసారి దీవించాలని, ప్రజల్లోకి వెళ్లేందుకు బీజేపీ 'మహాజన్ సంపర్క్ అభియాన్' పేరిట దేశవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించనుంది.

## నగ్నత్వం వేరు... అశ్లీలత వేరు

(మొదటి పేజీ తరువాయి)

అంగీకరిస్తుందని వ్యాఖ్యానించారు. మహిళ నగ్న శరీరాన్ని లైంగిక వస్తువుగా చూడటం సరికాదన్నారు జూన్ 2000 నాటి సంఘటన. రెహానా ఫాతిమాకు ఇద్దరు పిల్లలు. కొడుకు, కూతురు ఉన్నారు. రెహానా ఫాతిమా తన కొడుకు 12 ఏళ్లలోపు, 14 ఏళ్ల కుమార్తెతో బాడీ పెయింట్ వేయించుకుంది. ఆమె కొడుకు,కుమార్తె టాప్‌లెస్ శరీరంపై పెయింట్ వేస్తున్న దృశ్యాలు వీడియోలో రికార్డ్ చేసిన రెహానా.. దాన్ని యూట్యూబ్‌లో పోస్ట్ చేశారు. 19 నిమిషాలకు పైగా నిడివి ఉన్న ఈ వీడియో కేరళలో కలకలం రేపింది. ఏడీ బాడీ ఆర్ట్స్ అండ్ పాలిటిక్స్ పేరుతో ఆమె యూట్యూబ్ లో పోస్ట్ చేసిన ఈ వీడియో సంచలనంగా మారింది. ఈ వీడియో చూసిన ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏవీ అరుణ్ ప్రకాశ్ ఆమెపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. అతని ఫిర్యాదు మేరకు తిరువళ్ల పోలీసులు కేసు నమోదు చేశారు. పోక్సో, ఐటీ యాక్ట్, జువైనల్ జస్టిస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేశారు. అయితే వాటన్నింటినీ హైకోర్టు కొట్టివేసింది. శబరిమలలోకి మహిళలను అనుమతించాలంటూ ఉద్యమం జరుగుతున్న సమయంలోనూ రెహానాపై పలు కేసులు నమోదయ్యాయి. బిందు, కనకదుర్గతో పాటు రెహానా ఫాతిమా శబరిమల ఆలయంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించారు. మత విద్వేషాలను రెచ్చగొట్టారనే ఆరోపణలపై కేసులు పెట్టారు. ఆ సమయంలో ఆమె ఇంటిపై మలయాళీలు రాళ్లతో దాడి చేశారు. కుటుంబ సభ్యులు కూడా ఆమెను బయటకు గెంటేశారు.

## ధరణితో.. రైతే రాజు

(మొదటి పేజీ తరువాయి)

విని రైతులు సాధికారతను కోల్పోవద్దు. రైతుల మధ్య మళ్లీ భూ తగాదాలు పెరగాలి, కోర్టుల చుట్టూ తిరగాలని కొందరు కుట్ర పన్నుతున్నారు. ధరణి తీసేస్తే వీఆర్వోలు, గిర్దావరీల చేతుల్లోకి మన బతుకులు వెళ్తాయి. మళ్లీ వాళ్లు రాసిందే రాత, గీసిందే గీతగా మారుతుంది. ఇప్పుడు అడుగుతున్నా ధరణి తీసేద్దామా? కాపాడుకుందామా? ధరణితో నూటికి 99 శాతం భూ సమస్యలు పరిష్కారం అయ్యాయి. ఏవైనా సమస్యలు మిగిలి ఉంటే అధికారులు, ఎమ్మెల్యేలు, మంత్రులు నిమిషాల్లో పరిష్కారం చేస్తారు..' అని కేసీఆర్ అన్నారు.

**మంది మాటలకు ఆగం కావొద్దు..**

'తెలంగాణ ఏర్పడి తొమ్మిదేళ్లు పూర్తయింది. ఇందులో ఒకటిన్నర ఏళ్లు కరోనా, మరో ఏడాది నోట్ల రద్దుతోనే గడిచిపోయింది. అయినా మిగిలిన ఆరున్నర ఏళ్లలోనే దేశంలోనే అగ్రభాగాన నిలిచింది. తలసరి ఆదాయం, విద్యుత్ వినియోగంతో పాటు అనేక రంగాల్లో రాష్ట్రం నంబర్‌వన్‌గా ఉంది. మంది మాటలు విని ఆగం కావొద్దు. కాంగ్రెస్ రాజ్యంలో దళారులదే భోజ్యం. ఆ ప్రబుద్ధుల పాలనలో కంప చెట్లే దిక్కయ్యాయి. కాంగ్రెస్‌కు, బీఆర్ఎస్‌కు మధ్య నక్కకు, నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది..' అని సీఎం పేర్కొన్నారు.

## జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షల్లో స్మార్ట్ కాపీయింగ్

**హైదరాబాద్, జూన్ 6, (వాయిస్ టుడే):** తెలంగాణలో మరో క్యాపీయింగ్ కేసు వెలుగులోకి వచ్చింది. దేశవ్యాప్తంగా నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షల్లో కాపీయింగ్ జరిగినట్టు కేసు నమోదు అయింది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న విద్యార్థులను కూడా అదుపులోకి తీసుకున్నారు. సికింద్రాబాద్‌లోని ఎస్‌వీఐటీ సెంటర్‌లో స్మార్ట్ కాపీయింగ్ జరిగినట్టు ఆరోపణలు రావడంతో పోలీసులు విచారణ చేస్తున్నారు. చింతపల్లి చైతన్య కృష్ణ అనే విద్యార్థి తాను రాసిన జవాబులను వాట్సాప్ ద్వారా ఫ్రెండ్స్‌కు షేర్ చేశాడు. వివిధ ఎగ్జామ్స్ సెంటర్‌లలో పరీక్షలు రాస్తున్న నలుగురు ఫ్రెండ్స్‌కు ఇలా షేర్ చేసినట్టు పోలీసులు గుర్తించారు. దేశంలోని 23 ఐఐటీల్లో సీట్ల కోసం ఆదివారం జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష జరిగింది. ఆన్‌లైన్ విధానంలో జరిగిన పరీక్షలు ఈ విద్యార్థులు కాపీయింగ్‌కు పాల్పడినట్టు వార్తలు వస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 35 వేల మంది ఈ పరిక్ష రాశారు. ఈ కాపీయింగ్ పాల్పడిన విద్యార్థులంతా ఒకే కాలేజీకి చెందిన వారుగా గుర్తించారు. ప్యాట్నీలోని ఎస్‌వీఐటీ కాలేజీలో పరీక్ష రాసిన చైతన్య కృష్ణ... ఆన్సర్స్‌ను వాట్సాప్ గ్రూప్‌లో పోస్టు చేశాడు. వాటిని ఎల్బీనగర్, మల్లాపూర్, మౌలాలి కేంద్రాల్లో పరీక్ష రాస్తున్న మిగతా ఫ్రెండ్స్ కాపీ చేశారు. చైతన్య కృష్ణ కదలికలపై అనుమానం వచ్చిన ఇన్విజిలేటర్ చెక్ చేస్తే మొబైల్ లభించింది. వెంటనే ఎగ్జామ్ సెంటర్ అధికారులు అప్రమత్తమై పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు చైతన్య కృష్ణను అదుపులోకి తీసుకొని ప్రశ్నించారు.

## రూ.లక్ష సాయానికి దరఖాస్తులు షురూ..

(మొదటి పేజీ తరువాయి)

రూపొందించిన వెబ్‌సైట్‌ను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ ప్రారంభించారు. https://tsobmmsbc.cgg.gov.in అనే వెబ్‌సైట్ ద్వారా అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఫోటో, ఆధార్, కుల ధృవీకరణ పత్రం సహా 38 కాలమ్‌లతో సరళమైన అప్లికేషన్‌ను రూపొందించారు. ఈ వెబ్‌సైట్ ద్వారా తక్షణమే దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. కులవృత్తి, చేతివృత్తులకు సంబందించిన పనిముట్లు, ముడిసరకు కొనుగోలుకు ఈ ఆర్థిక సాయం అందించనున్నారు. ఈ కార్యక్రమాన్ని జూన్ 9వ తేదీన ముఖ్యమంత్రి కేసీఆర్ మంచిర్యాల జిల్లాలో లాంఛనంగా ప్రారంభించనున్నారు. అదే రోజు అన్ని నియోజకవర్గాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలచే లబ్దిదారులకు రూ. లక్ష పంపిణీ చేయనున్నారు.

## ఏపీ బీజేపీ ఎస్సీ మోర్చా దేవానంద్ పై ఢిల్లీలో కేసులు

**న్యూఢిల్లీ, జూన్ 6, (వాయిస్ టుడే):** ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడు దేవానందర్, ఆయన కుమారుడు సాయి దేవానంద్ లపై తీవ్రమైన అభియోగాలతో ఢిల్లీలో కేసులు నమోదయినట్లుగా తెలుస్తోతంది. కేంద్ర హోం శాఖ కార్యదర్శి అజయ్ భల్లా సంతకాలను వీరు ఫోర్జరీ చేసి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వద్ద ఓఎస్డీలుగా నియమిస్తున్నట్లుగా కొంత మందికి ఫేక్ అపాయింట్ మెంట్ లెటర్లు ఇచ్చినట్లుగా చెబుతున్నారు. ఇలా అపా యింట్ మెంట్ లెటర్లు తీసుకున్న వారి వద్ద లక్షలు వసూలు చేశారు. ఆ బ్యాంక్ స్టేట్ మెంట్లు, వాట్సాప్ చాట్స్ అన్నీ బయటకు రావడంతో ఈ అంశం ఏపీ బీజేపీలోనూ కలకలం రేపుతోంది. కొద్ది రోజుల కిందట కిషన్ రెడ్డి ఆఫీసుకు వెళ్లి ఓ మహిళ తనను ఓఎస్డీగా నియమించారని అపాయింట్ మెంట్ లెటర్ కార్యాలయంలో చూపించింది. అయితే అలాంటి సమాచారం ఏమీ తమకు లేకపోవడంతో కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు ఆఫీసు సిబ్బంది. తర్వాత వివరాలు వెరిఫై చేయడంతో ఫేక్ లెటర్. ఆ మహిళను ఓ బీజేపీ నేత మోసం చేసి.. అజయ్ భల్లా సంతకం ఫోర్జరీ చేసి మరీ అపాయింట్ మెంట్ లెటర్ సృష్టించారని తేలింది. ఆ మహిళ వద్ద నుంచి వివరాలు బయటకున్న కేంద్ర మంత్రి సిబ్బంది.. అ అపాయింట్ మెంట్ లెటర్‌ను ఏపీ బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షు డు దేవానంద్. అతని కుమారుడు సాయి దేవానంద్ తయారు చేసి ఇచ్చినట్లుగా గుర్తించారు. వెంటనే ఢిల్లీ పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్ లో కిషన్ రెడ్డి కార్యాల యం ఫిర్యాదు చేసింది. కిషన్ రెడ్డి కార్యాలయం అధి కారి ప్రణవ్ మహాజన్ ఏప్రిల్ 27న ఫిర్యాదు చేశారు. ఈ సంఘటన పై 468, 471 ఐపిసి సెక్షన్ ల కింద కేస్ నమోదు చేసినట్లుగా తెలుస్తోంది.

## భక్తుల సౌకర్యార్థం బ్యాటరీ వాహనాలు

**యాదాద్రి, జూన్ 6, (వాయిస్ టుడే):** ఎండలు మండిపోతున్నాయి. ఉదయం పది గంటలకే సూర్యుడి ప్రతాపం కారణంగా ప్రజలు అల్లాడిపోతున్నారు. అలాంటిది ఇంత ఎండలో దేవున్ని దర్శనకోసం ఎండలో నడక అంటే వామ్మో ఊహించుకుంటేనే కష్టంగా ఉంది. ఎండవల్ల యాదాద్రికి వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కొండపైకి వెళ్లేందుకు మూడు బ్యాటరీ వాహనాలను ఏర్పాటు చేసింది. ఈ బ్యాటరీ వాహనాలను ఆలయ ఈవో గీతకు అందజేశారు. దీని విలువ రూ. 21 లక్షలు ఉంటుందని ఎస్‌బీఐ బ్యాంకు అధికారులు వెల్లడించారు.

# వృత్తి కులాలైన బీసీ వర్గాల అభ్యున్నతి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**బాలానగర్:** తెలంగాణలో వృత్తి జీవనం సబ్బండ వర్గాలను అనుసరించే కొనసాగుతున్నదని, కుల వృత్తులన్నీ బీసీ వర్గాలే నిర్వహిస్తున్న నేపథ్యంలో వారిని అన్ని రంగాల్లో ఆదుకోవడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రణాళికలు రచించి కార్యాచరణ చేపట్టిందని అందు లో భాగంగా అమలు పరుస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచి తెలంగాణ బీసీ వర్గాల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం, ఫతేనగర్ డివిజన్ పరిధి లోని శోబన కాననీలో రజక సంఘం నాయకులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, జీహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు, కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ. 45 లక్షలతో దోభి ఘాట్ అభివృధి పనులకు వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ నాటి సమైక్య పాలనలో ధ్వంసమైన తెలంగాణ కుల వృత్తులను ఒక్కొక్కటిగా తీర్చిదిద్దుతూ, గాడిన పెడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అవిరామ కృషి ఫలితంగా, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టమౌతూ, తెలంగాణ సబ్బండ కులాల జీవనంలో గణాత్మక మార్పులు చోటుచేసుకుం టున్నాయని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. అనంతరం కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో అత్యంత కీలమైన కులవృత్తులను మరింతగా ప్రోత్సహిస్తామని సీఎం కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కులవృత్తులను ప్రోత్సహిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రూ.1 లక్ష ఆర్థిక ప్రోత్సాహానికి అర్హులైన వారందరూ నమోదు చేసుకుని లబ్ధిపొందాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో ఫతేనగర్ డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి, రజక సంఘం ప్రెసిడెంట్ బాలకృష్ణ, జనరల్ సెక్రటరీ అశోక్, అడ్వైసర్ ఆనంద్, బి. నర్సింహ, యట్టయ్య, ఎన్.నర్సింగ్ రావు, కిషన్, శేఖర్, యాదగిరి, దుర్గమ్మ, సత్యమ్మ, బాలమణి, మనెమ్మ, వసంత, భాగయ్య, సురేందర్ నాయుడు మరియు రజక సంఘ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత పారదర్శకంగా తెలంగాణ పారిశ్రామిక విధానం



**పటాన్ చెరు:** దేశంలోనే మొట్టమొదటిసారిగా పరిశ్రమల అనుమతుల విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ఏకగవాక్ష విధానం మూలంగా అంతర్జాతీయ పరిశ్రమలకు రాష్ట్రం చిరునామాగా మారిందని మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డిలు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజైన పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఎంపీ కేపిఆర్, ఎమ్మెల్యే జిఎంఆర్, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ లు ముఖ్య అతిథులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. 14 సంవత్సరాలపాటు పోరాడి సాధించుకున్న తెలంగాణకు ఉద్యమకారుడిని ముఖ్యమంత్రి చేసిన ఘనత తెలంగాణ ప్రజలకే దక్కిందన్నారు. పరిశ్రమలు పెట్టుబడి పెట్టాలంటే అనుమతులు, విద్యుత్తు, మానవ వనరులు, నీరు తదితర మౌలిక వసతులను కల్పించడంలో సీఎం కేసీఆర్ అవలంబిస్తున్న విధానాల మూలంగా వేల సంఖ్యలో నూతన పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పారిశ్రామిక రంగానికి పెనుముప్పుగా మారిందని అన్నారు. కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలను అంగట్లో సరుకుల వలె అమ్మేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలోని పారిశ్రామిక రంగం తెలంగాణ వైపు చూస్తూ ఉందని ఆనందం వ్యక్తం చేశారు. 9 ఏళ్లకు ముందు 9 ఏళ్ల తర్వాత తెలంగాణ పారిశ్రామిక రంగ ప్రగతిని ప్రతి ఒక్కరు గమనించాలని విజ్ఞప్తి చేశారు. పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ఆసియాలోని అతి పెద్ద పారిశ్రామిక వాడగా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గంలో గత పాలకుల నిర్లక్ష్యం మూలంగా కాలుష్యానికి చిరునామాగా ఉండేదని తెలిపారు. పరిశ్రమలు ఏర్పాటు అయితే ప్రజల బతుకులు మెరుగుపడతాయని ఆశిస్తే పటాన్చెరు నియోజకవర్గంలో కాలుష్యం కాటుకు వ్యవసాయం, ప్రజల ఆరోగ్యాలు తీవ్ర దుష్పరిణామాలకు గురయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు అనంతరం.. ముఖ్యమంత్రి కెసిఆర్ పారిశ్రామిక రంగంలో ప్రవేశపెట్టిన విప్లవాత్మక సంస్కరణ మూలంగా 90% కాలుష్యం తగ్గడంతో పాటు, కాలుష్య రహిత పరిశ్రమలైన మెడికల్ డివైస్, ఎల్ఈడి లైట్లు, సాఫ్ట్వేర్ రంగ పరిశ్రమలకు పటాన్చెరు కేంద్రంగా మారిందని ఆనందం వ్యక్తం చేశారు. గుండెలో వేసే స్టంట్ నుండి కళ్ళద్దాల వరకు సుల్తాన్పూర్ మెడికల్ డివైస్ పార్కు కేంద్రంగా మారిందని తెలిపారు.


నూతన పరిశ్రమల ఏర్పాటుకు కేవలం 15 రోజుల్లోనే అనుమతులు మంజూరు చేస్తూ ప్రవేశపెట్టిన టిఎస్ ఐపాస్ విధానం దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. అంతర్జాతీయ పరిశ్రమల నుండి సూక్ష్మస్థాయి పరిశ్రమల వరకు పటాన్చెరును ఎంచుకోవడం సంతోషకరమన్నారు. పారిశ్రామిక రంగానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటున్నామని తెలిపారు.పరిశ్రమల ఏర్పాటుతో దేశంలోని 29 రాష్ట్రాల ప్రజలు పటాన్చెరు నియోజకవర్గంలో జీవనం కొనసాగిస్తున్నారని, వారందరినీ కడుపులో పెట్టుకొని చూసుకుంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో సమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. పరిశ్రమల అందించే సి ఎస్ ఆర్ నిధులతో నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. భవిష్యత్తులోనూ ఇదే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కు ప్రతి పరిశ్రమ యాజమాన్యం, కార్మికులు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ కుమార్ మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొమ్మిదేళ్ల కాలంలో సంగారెడ్డి జిల్లాలో భారీ సంఖ్యలో నూతన పరిశ్రమలు ఏర్పాటయ్యాయని తెలిపారు. గతంలో పరిశ్రమల యాజమాన్యాలతో సమావేశం ఏర్పాటు చేస్తే.. సమస్యల చిట్టాలతో విజ్ఞాపన పత్రాలు ఇచ్చే వారిని తెలిపారు. నేడు సీఎం కేసీఆర్ నాయకత్వంలో అవలంబిస్తున్న నూతన పారిశ్రామిక విధానం మూలంగా పరిశ్రమల యాజమాన్యాలు కొత్త పరిశ్రమల స్థాపనకు ఉత్సాహం చూపుతున్నారని ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి సంగారెడ్డి జిల్లాలో 4306 పరిశ్రమలో ఉండగా తొమ్మిదేళ్ల కాలంలో నూతనంగా 2572 పరిశ్రమలు ఏర్పాటు కావడంతో పాటు 1,88,191 మంది ఉద్యోగులకు ఉపాధి కల్పించడం జరిగిందని తెలిపారు. అనంతరం ఉత్తమ పారిశ్రామికవేత్తలు, కార్మికులు, చేనేత కార్మికులకు అవార్డులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, ఎంపీపీలు సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, దేవానందం, ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జెడ్పిటిసిలు సుప్రజా వెంకట్ రెడ్డి, కుమార్ గౌడ్, మున్సిపల్ చైర్మన్లు లలితా సోమిరెడ్డి, తుమ్మల పాండురంగారెడ్డి, రోజా బాల్ రెడ్డి, కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, పుష్ప నగేష్, జిల్లా పరిశ్రమల అధికారి ప్రశాంత్, స్థానిక ప్రజా ప్రతినిధులు, సీనియర్ అధికారులు, పరిశ్రమల సీఎండీలు, కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రెండున్నర లక్షల రూపాయల ఎల్ఓసి అందచేసిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



**అమీన్పూర్, (వాయిస్ టుడే న్యూస్):** ఆపత్కాల సమయంలో నిరు పేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని వాణి నగర్ కాలనీకి చెందిన నరేందర్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్యం కోసం స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా సీఎం ఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు మంజూరైన రెండున్నర రూపాయల ఎల్ఓసినీ మంగళవారం నరేందర్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జిఎంఆర్ అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, ఎంపీపీ దేవానందం, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# బీర్ల ఐలయ్య కురుమ జన్మదినం సందర్భంగా రక్తదాన శిభిరము ఏర్పాటు చేసిన కురుమ యువ చైతన్య సమితి



**బోడుప్పల్, జూన్ 7 (వాయిస్ టుడే ):** బిర్ల ఐలయ్య కురుమ జన్మదినం పురస్కరించుకొని ఈ రోజు కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అద్యక్షులు గొరిగె నర్సింహ కురుమ (జిఎన్కే) అధ్వర్యంలో రక్త దాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. శిబిరంలో వారు మాట్లాడుతు రక్తదాన కార్యక్రమం లో యువత పెద్దఎత్తున పాల్గొనడం చాల సంతోషం అని రాబోవు ఎన్నికల్లో ఐలన్నా ఎమ్మెల్యే గా గెలుపొందాలని ఆ దిశగా కురుమ యువ చైతన్య సమితి పని చేస్తుందని అన్నారు.ఇ కార్యక్రమానికీ ముఖ్య అతిథిగా హాజరైన కర్పోరేటర్ కౌడే పోచయ్య కురుమ రక్తదానం చేసిన 25 మందికి గుర్తింపు కార్డులు అందించారు మరియు ( కే వై సి ఎస్ ) రాష్ట్ర ఉపాధ్యక్షులు కుండే వెంకటేష్ కురుమ, కార్యదర్శి,కొల్లు రమేష్ కురుమ ,కొత్తూరి చెంద్రమౌళి కురుమ, కేమిడి సత్యనారాయణ కురుమ, సిద్దిపేట జిల్లా అద్యక్షులు గూడ రాజ్ కుమార్ కురుమ, నల్లగొండ జిల్లా అద్యక్షులు,రావుల ఐలయ్య కురుమ, సిద్దిపేట జిల్లా ఉపాద్యక్షుడు ముత్త యాదగిరి కురుమ ,మేడ్చల్ జిల్లా నాయకులు జంగిటి శ్రీనివాస్ కురుమ,మరాఠీ శివేందర్ కురుమ,చిందం భాస్కర్ కురుమ,చెంగిచెర్ల కురుమ సంఘ అద్యక్షులు పర్వతాలు కురుమ, మల్లికార్జున్ నగర్ కురుమ, సంఘం అద్యక్షులు వసూరి జంపన్న కురుమ, పిర్జాదిగూడ కురుమ సంఘం అద్యక్షులు జోగు సోమయ్య కురుమ, తూర్పు బోడుప్పల్ కురుమ సంఘం గౌరవ అద్యక్షులు కౌడే రమేష్ కురుమ మరియు వివిధ సంఘాల నాయకులు ,యువకులు పాల్గొన్నారు.

# నేడు కొమ్మిడి కృష్ణారెడ్డి గార్డెన్లో జరిగే బిజెపి అసెంబ్లీ, పార్లమెంట్ బూత్ స్థాయి కమిటీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## బిజెపి ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్



**ఉప్పల్, జూన్ 6 (వాయిస్ టుడే ప్రతినిధి):** భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పడి 9 సంవత్సారిలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర పార్టీ ఆధ్వర్యంలో "జన-సంపర్క్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా దేశంలోని అన్ని పార్లమెంటు,అసెంబ్లీ నియోజకవర్గాల్లో మండల,శక్తి కేంద్రాల్లో,పోలింగ్ బూత్ స్థాయిల్లో ఈ కార్యక్రమం జరుగుతుందని తెలియజేశారు. ఇందులో భాగంగా రేపు కొమ్మిడి కృష్ణారెడ్డి గార్డెన్స్ ఉప్పల్ నియోజకవర్గ స్థాయిలోని "సంయుక్త మోర్చాల సమ్మేళనం" సభను నిర్వహిస్తున్నామని, బిజెపి ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ ఓబిసి అధ్యక్షులు,రాజ్యసభ సభ్యులు అయిన డాక్టర్.లక్ష్మణ్,బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసన సభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్, బిజెపి మేడ్చల్ మల్కాజ్గిరి (అర్బన్) జిల్లా అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డి,కార్పొరేటర్లు కక్కిరేణి చేతన,బండారు శ్రీవాణి ముఖ్య అతిథులుగా రానున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను మొదలుకొని పోలింగ్ బూతు స్థాయి కార్యకర్తలు అందరూ దేశంలోని సుమారు 80 కోట్ల మంది ప్రజల్ని ప్రత్యక్షంగా కలిసి దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను,సమర్ధ దూరదృష్టి,అకుంఠిత దీక్షతో బిజెపి ప్రభుత్వం సమాజంలోని వెనుకబడిన అట్టడుగు వర్గాల సంక్షేమమే ధ్యేయంగా, అంకితభావంతో పనిచేస్తుందని ఆయన తెలియజేశారు. దేశంలో మౌలిక సదుపాయాల అభివృద్ధిని వేగవంతంగా తీసుకెళ్తూ మన సాంస్కృతిక వారసత్వ పునరుద్ధరణను దృష్టిలో పెట్టుకుని నవభారత నిర్మాణం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని మోర్చాలలోని రాష్ట్ర జిల్లా పదాధికారులు,మండల కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ సభను విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు. ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఓబిసి కార్యవర్గ సభ్యులు మహంకాళి లక్ష్మణ్, నియోజకవర్గ మోర్చా కన్వీనర్లు అయిన రావుల బాలకృష్ణ గౌడ్,రేవల్లి రాజు, తాళ్ల లింగం,రమేష్ నాయక్, డాక్టర్ అన్సారీ,అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పతంగి శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన కవిత

**ఓయూ క్యాంపస్, మాణికేశ్వరి నగర్, జూన్ 6 (వాయిస్ టుడే):** ఓయూ క్యాంపస్ మానికేశ్వరి నగర్ ప్రాంతానికి చెందిన మాతాంగి శ్రీనివాస్ గత సంవత్సరం లివర్ ఫెయిల్యూర్ తో బాధపడుతూ చనిపోవడం జరిగింది. తనకు భార్య నలుగురు సంతానం అందరూ ఆడపిల్లలు కావడం మరో బాధాకర మైనా విషయం ఆకస్మిక మరణంతో కుటుంబాన్ని పోషించే పెద్ద దిక్కు కోల్పోవడంతో ఆ తల్లి నలుగురు ఆడపిల్లలను ఎలా పెంచి పోషించాలి అని శోకసముద్రంలో ఉన్న తరుణంలో పతంగి శ్రీనివాస్ కు మిత్రులైన తెలంగాణ జాగృతి లీడర్ పుట్టి శ్రీనివాస్ ముదిరాజ్ కల్వకుంట్ల కవితకు నమ్మిన బంటు వీరితో పాటు దస్తగిరి, రాఘవేంద్ర, రఘు, కృష్ణ , దస్తగిరి, నగేష్, వీరితో తెలంగాణ జాగృతి పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనేవాడు. తెలంగాణ జాగృతి వ్యవస్థపాకురాలు కల్వకుంట్ల కవిత కు ఈట్టి విషయం పుట్టి శ్రీనివాస్ విన్నవించడం తో తక్షనమే స్పందించి మాణికేశ్వరి నగర్ లో గల పతంగి శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి నలుగురు పిల్లలను నేనే చదువుపిస్తానని మాట ఇచ్చి మీ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా నివ్వడం జరిగింది. (ఎంఎల్సి) కల్వకుంట్ల కవిత మాణికేశ్వర్ నగర్ వస్తుదన్న విషయం తెలువడంతో చుడడానికి స్థానిక కార్పొరేటర్లు, (బిఆర్ఎస్) నాయకులు, కార్యకర్తలు కాలనీవాసులు భారీ సంఖ్యలో తరలి వచ్చారు.



# గ్రామాల్లో దేవాలయాలు నిర్మాణాలు, విగ్రహా ప్రతిష్టాపనా మహోత్సవాలు

**సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం, (వాయిస్ టుడే న్యూస్):** గ్రామాల్లో దేవాలయాలు నిర్మాణాలు, విగ్రహా ప్రతిష్టాపనా మహోత్సవాలతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లువిరుస్తుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ తెలిపారు.. జిన్నారం మండలం పెద్దమ్మ గూడెం గ్రామంలో గాలి పోచమ్మ, ఉడేరమ్మ, లింగమయ్య, నవగ్రహాలు, బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి 1.5 లక్షల రూపాయలు నీలం మధు ముదిరాజ్ విరాళం అందించారు,విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో భాగంగా నిర్వహించిన బోనాల కార్యక్రమానికి నీలం మధు ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాల్లో భక్తి భావం పెరగడంతో అందరూ మంచి మార్గాన నడిచే ఆస్కారం ఉందని దీంతో ఒక మంచి వాతావరణం ఏర్పడు తుందని ఆయన తెలిపారు అందరికీ అందుబాటులో ఉండి ఎటువంటి సహకారం కావాలన్నా తాను అందిస్తానని మీ వెంటే నేను ఉంటానని మీలో ఒకడిగా కష్టసుఖాలు పాలుపంచుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్యాలు, శ్రీనివాస్, బిక్షపతి, మల్లేష్, శ్రీను, రాములు, మల్లేష్, గలయ్, యాదయ్య, నాగరాజు, హనుమంత్, సాయి, నవీన్, మహేష్, ఇల్లేశ్, గ్రామ పెద్దలు, ప్రజలు, యువసేన సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు

# అగ్నిప్రమాదంలో తగలబడిన శ్రీ లక్ష్మీ ఫ్యాన్సీ స్టోర్ని సందర్శించిన నీలం మధు



**సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు, (వాయిస్ టుడే):** అగ్నిప్రమాదంలో తగలబడిన శ్రీ లక్ష్మీ ఫ్యాన్సీ స్టోర్ని సందర్శించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ తెలిపారు. అమీన్పూర్ మండలం పటేల్ గూడ గ్రామం సిద్ధార్థ కాలనీకి చెందిన నాగేశ్వరరావు గారి శ్రీ లక్ష్మి ఫ్యాన్సీ స్టోర్ కరెంట్ షాక్తో అగ్నిప్రమాదంలో తగలబడింది, ఆ స్టోర్ని సందర్శించి అతనికి ఎన్.ఎం.ఆర్ యువసేన తరపున లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని నీలం మధు ముదిరాజ్ అందించారు. నియోజవర్గ పరిధిలో సేవా కార్యక్రమాలు చేసేందుకు ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు ఎల్లప్పుడూ ముందుంటారని ఆయన తెలిపారు ఇప్పటికే నియోజకవర్గ పరిధిలో వేలాదిమంది ఎన్ఎంఆర్ యువసేనలో చేరుతూ సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తున్నారు. వారికి ఎల్లప్పుడూ నేను అండగా ఉంటానని ఆయన తెలిపారు. నా తరపున చేస్తున్న సేవా కార్యక్రమాలతో ప్రజలకు ఉపయోగం జరిగితే సంతోషించే తొలి వ్యక్తి నేనే అని తెలిపారు,ఈ కార్యక్రమంలో పటేల్ సుధాకర్,మహేష్, రాంకు సంతోష్,రమణ,పంతులు సుధాకర్, సాయి, రాజేందర్, చందు, భశిర్, సందీప్, కాలనీ వాసులు, యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ



**సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు, (వాయిస్ టుడే):** కార్దనూరు గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ సుష్మ శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి. పటాన్ చెరు నియోజకవర్గం పరిది ,లోని కార్దనూరు గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ ఎర్ర భాగ్యలక్ష్మి సత్యనారాయణ మరియు ఉప సర్పంచ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించినరు కంటి వెలుగు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి,ఎంపీపీ సుష్మ శ్రీ వేణుగోపాల్ రెడ్డి. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు, అనంతరం ఇరువురు మాట్లాడుతూ కార్దనూరు గ్రామంలో ఈనెల జూన్ 6 తారీకు నుండి జూన్ 12తారీకు వరకు కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించబడుతుంది, సర్పంచ్ భాగ్యలక్ష్మి, ఉప సర్పంచ్ వడ్డే కుమార్ ఇరువురు కంటి పరీక్షలు చేయించుకొని ఇంటింటికి కంటి వెలుగు గురించి ప్రచారం చేస్తూ 18 సంవత్సరాలు నిండిన వయసు వారు నుండి 80 సంవత్సరాలు నిండిన పెద్దవారు వరకు అందరు గ్రామంలో ఉన్న ప్రజలు గ్రామపంచాయతీ కార్యాలయంలో వచ్చి కంటి పరీక్షలు చేయించుకొవాలని వారికి అవసరం ఉన్నంతవరకు కంటి అద్దాలు కంటి పరీక్షలు చేసి తగు మందులు పంపిస్తున్నాము తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి కార్యక్రమంలో కంటి వెలుగు కార్యక్రమం ఒకటి అని, తెలంగాణలోని అంధత్వానికి గురైన అన్ని ప్రాంతాల ప్రజల వారు ఎక్కడ నివసిస్తున్న ఏమి చేస్తున్న ఏ కంటి సమస్య ఉన్నవారైనా నివారణ మార్గాలను అత్యున్నత నాణ్యత కలిగిన వైద్యం ఖర్చులేకుండా అందుబాటులో తేవడమే తెలంగాణ ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని తీసుకువచ్చింది, రోజుకు సుమారు 2%ూా% నుంచి 230 మంది దాకా ఇక్కడున్న ప్రజలు అందరూ వచ్చి పరీక్ష చేయించు కోవాలని మాకు సహకరిస్తున్న గ్రామ ప్రజలకు ధన్యవాదాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కర్ధనూర్ గ్రామ సర్పంచ్ ఎర్ర భాగ్యలక్ష్మి సత్యనారాయణ , ఉప సర్పంచ్ వడ్డే కుమార్ , ఈవో నీలిమ, ఎంపీపీ సుష్మ శ్రీ వేణుగోపాల్ రెడ్డి,, డాక్టర్ దుర్గా ప్రసాద్ సూపర్వైజర్ ఎలిజిబెత్, ఏ ఎన్ ఎం పుల్లమ్మ,, అప్తోమెట్రీస్ శృతి, డీఈవో శ్రావణి, ఆశా వర్కర్లు హేమలత, నిర్మల, విజయ, స్వప్న,సంతోష, తదితరులు పాల్గొన్నారు

# పారిశ్రామిక ఉత్సవాల్లో పాల్గొన్న ఎడ్ల సుధాకర్ రెడ్డి



**అంబర్పేట, జూన్ 6 (వాయిస్ టుడే):** తెలంగాణ పారిశ్రామిక ఉత్సవాల్లో పాల్గొన్న అంబర్పేట్ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ ఎడ్ల సుధాకర్ రెడ్డి ఈ సందర్భంగా పారిశ్రామిక యజమానులను కార్మికులను సన్మానించారు. ఈ సందర్భంగా ఎడ్ల సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాతనే పారిశ్రామిక వాడలు పెరిగాయని పారిశ్రామిక వాడలు ఉండడంవల్ల కార్మికులకు ఉద్యోగాలు వస్తున్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు గరిగంటి రమేష్, మాజీ కార్పొరేటర్ పులి జగన్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు నాగేష్ గౌడ్, మురళీకృష్ణ, సుశీల రెడ్డి, దేవిరెడ్డి విజిత రెడ్డి, సుశీల రెడ్డి,జీవన్ గౌడ్, బీవీ రమణ, కోట్ల రాము,మాధవ రెడ్డి,జనార్దన్, జేడీ రాహుల్, దిలీప్ కుమార్, బాబా గౌస్ పాషా,దయానంద్, ప్రకాష్ రెడ్డి, శంకర్, ప్రకాష్ రెడ్డి,నాగమణి, వెంకటమ, అండాలు, లక్ష్మి, సూర్యాలక్ష్మి, మహేష్, లతీఫ్, ఖలేదు, యూసఫ్, ఖలేదు,దేవానంద్, సాయిపూర్ణ తదితరులు పాల్గొన్నారు

## ఓగులాపూర్ లో గ్రామదేవతల విగ్రహాల ఊరేగింపు..

7న (బొడ్రాయి) గ్రామదేవతల పునప్రతిష్ట... 8న పోచమ్మ తల్లికి పెద్ద ఎత్తున బోనాలు



**చిగురుమామిడి, జూన్ 6 (వాయిస్ టుడే):** కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండలం ఓగులాపూర్ గ్రామంలో గ్రామదేవతల విగ్రహాలను సోమవారం రాత్రి డాక్టర్ పై గ్రామంలో ఊరేగించారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున ఊరేగింపులో పాల్గొని స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బోయిని శ్రీనివాస్, ఉపసర్పంచ్ కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ ఈనెల 7న గ్రామదేవతల పునప్రతిష్టను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 8న పోచమ్మ తల్లికి బోనాలను సైతం ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. మంగళవారం మధ్యాహ్నం హోమం పూజ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని గ్రామ దేవతల అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలనిబొడ్రాయి పున ప్రతిష్టను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోయిని శ్రీనివాస్, ఉప సర్పంచ్ కోమటరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ సింగిల్ విండో చైర్మన్ కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ కోమటిరెడ్డి జైపాల్ రెడ్డి, బద్దమోహన్ రెడ్డి, మాధవరెడ్డి, అనంతరెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గట్టు మధు, అంజయ్య, బీరయ్య, లక్ష్మణ్, జెల్లా రాజయ్య, ముంజ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## భార్య ఆత్మహత్య కేసులో భర్తకు జైలు


**కరీంనగర్:** భార్యను అదనపు కట్నం కోసం వేధించి ఆమె చావు కారణమైన భర్త పెందోట అనిల్ (27) కు ఏడు సంవత్సరాల జైలు శిక్ష తోపాటు 11 వేల రూపాయల జరిమానా విధిస్తూ కరీంనగర్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి. ప్రతిమ మంగళవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలంలోని సీత రామ్పూర్ గ్రామానికి చెందిన కొత్తపెల్లి రాజు చెల్లెలు శ్రీవాణిని రామడుగు మండలం లోని దత్తోజు పల్లి గ్రామానికి చెందిన పెందోట అనిల్ తో ఈ సంఘటనకు నాలుగు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. పెళ్లి సందర్భంగా కట్నం లక్షా 50000 తో పాటు ఇంటి సామాన్లు ఇచ్చినారు. పెళ్లి అయిన కొద్ది రోజులకే భార్యను అదనపు కట్నం కోసం అనిల్ శారీరకంగా మానసికంగా హింసిస్తూ కొట్టేవాడు. పెద్దమనుషుల సమక్షంలో జరిగిన పంచాయతీలో భార్యను మంచిగా చూసుకుంటానని అనిల్ ఇంటికి తీసుకెళ్లాడు. అతని ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదు. శ్రీవాణి రెండు సంవత్సరాల క్రితం ఆత్మహత్య ప్రయత్నం చేసింది. శ్రీవాణి పుట్టింటికి వెళ్ళగా 2018 జూన్ 12న అనిల్ అత్తగారింటికి వచ్చి భార్యను కొట్టి వెళ్ళాడు. భర్త వేధింపులు భరించలేక అదేరోజు సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాలకు ఇంటి ముందు రూమ్ లో రేకుల షెడ్డు కు చున్నీతో ఉరి వేసుకున్న ది. తన చెల్లెలు చావుకు కారణమైన అనిల్ పై కొత్తపెల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. సాక్ష్య ఆధారాలు పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి. ప్రతిమ నిందితుడైన పెందోట అనిల్ కు ఏడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు జరిమానా విధించారు.

## రైతులకు రుణమాఫీ వెంటనే చేయాలి: తెలుగుదేశం పార్టీ




**భువనగిరి, 6 జూన్, (వాయిస్ టుడే):** మొదటిసారి ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే ఒకేసారి లక్ష రూపాయల రుణమాఫీ చేస్తానని ఇచ్చిన హామీని తుంగలో తొక్కి 10 సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు రైతులకు రుణమాఫీ చేయకుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వం వెంటనే రుణమాఫీ చెయ్యాలని తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మన్నే సంజీవరావు భువనగిరిలో జరిగిన కార్యకర్తల సమావేశంలో అన్నారు గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలో చిన్న సన్న కారు రైతులకు ఎన్నో పథకాలు సబ్సిడీ అందించిన ఘనత తెలుగుదేశం పార్టీది ఇప్పుడున్న ప్రభుత్వం వెంటనే వాటిని పునరుద్ధరించి చిన్న సన్నకారు రైతులను ఆదుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి ఎలిమినేటి సుధాకర్ రెడ్డి భువనగిరి మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబోయిన రమేష్ యాదవ్ ప్రధాన కార్యదర్శి ఇనబోయిన కనకరాజు భువనగిరి పార్లమెంటు తెలియ యువత ప్రధాన కార్యదర్శి రేగు బీరప్ప పెద్దింటి కొండల్ రెడ్డి వనగంటి బాలకృష్ణ యాదవ్ వలిగొండ మండల పార్టీ అధ్యక్షులు కల్లూరి నవీన్ కుమార్ పోచంపల్లి మండల పార్టీ అధ్యక్షులు మీసాల నరసింహ పట్టణ అధ్యక్షులు బైర్ లక్ష్మయ్య సీనియర్ నాయకులు భరత్ భూషణ్ బీబీనగర్ మండల ముఖ్య నాయకులు సురకంటి జంగారెడ్డి పాల్గొన్నారు

## యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధుల నియమకం



**ధర్మపురి, జూన్ 6, (వాయిస్ టుడే):** జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధులను మంగళవారం రోజున జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ (మాజి జెడ్పీ చైర్మన్) నియమించారు. ధర్మపురి మం డలం దొనుర్ గ్రామానికి చెందిన దాసరి పురుషోత్తం, ఎండపెల్లి మండలం రాజారాం పెల్లి కి చెందిన గాజుల విజయ్ గౌడ్, ధర్మారం మండలం చింతల పెల్లి కి చెందిన నారా మహేందర్లను ధర్మపురి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధులుగా నియమించారు. ఈ సందర్భంగా వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్య క్రమంలో ధర్మపురి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింహరాజు ప్రసాద్, ధర్మపురి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాందెని మొగిలి, వెల్గటూర్ మం డల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూదరి రమేష్, గెల్లు శ్రీనివాస్, టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షు లు పోచయ్య, ప్రశాంత్, భరత్ యూత్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## జూన్18 న నిర్వహించే రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ - గ్రామ యూత్ కమిటీలు యూత్ చేరికల పైన గ్రామ యూత్ అధ్యక్షులతో చర్చ



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 6, (వాయిస్ టుడే):** ధర్మపురి మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాందెని మొగిలి ఆధ్వర్యంలో మంగళవారం రోజున ధర్మపురి మండల గ్రామ యూత్ అధ్యక్షుల సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ (మాజి జెడ్పీ చైర్మన్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా జూన్18 న నిర్వహించే రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ గురించి గ్రామ యూత్ కమిటీల గురించి అదే విధంగా యూత్ చేరికల పైన గ్రామ యూత్ అధ్యక్షులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంఘన బట్ల దినేష్, లీడర్ షిప్ డెవలప్మెంట్ నియోజకవర్గ ఇంఛార్జి శ్రీకాంత్, ధర్మపురి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింహరాజు ప్రసాద్, ధర్మపురి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాందెని మొగిలి, ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వేముల రాజేష్, టౌన్ యూత్ అధ్యక్షులు అప్పం తిరుపతి, టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు పోచయ్య, గ్రామ యూత్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగానికి స్వస్తి చెప్పేందుకే గ్రీన్ ఇండస్ట్రియల్ పార్కు

### 106 ఎకరాలలో 150 కోట్లతో టాయ్ పార్కుకు శంకుస్థాపన .. మంత్రి తారక రామారావు



**భువనగిరి, జూన్ 6 (వాయిస్ టుడే ప్రతినిధి):** రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అధికారం చేపట్టాక పరిశ్రమల రంగం ఎంతో అభివృద్ధి చెంది, నిరుద్యోగులకు ఉపాధి రంగాన్ని పెంచుతూ, భారతదేశం గర్వపడే విధంగా తెలంగాణ రాష్ట్రం అఖండ విజయాలు సాధిస్తున్నదని, రాష్ట్ర ఐటీ, మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్, అర్బన్ డెవలప్మెంట్ శాఖల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం నాడు పారిశ్రా మిక ప్రగతి ఉత్సవ కార్యక్రమం చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రీన్ ఇండస్ట్రియల్ పార్కులో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా దండు మల్కాపురం గ్రీన్ ఇండస్ట్రియల్ పార్కులో 150 కోట్లతో 106 ఎకరాలలో నిర్మించే టాయ్ పార్కుకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, కామన్ ఫెసిలిటీ సెంటర్, ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ సెంటర్లకు, 51నూతన పరిశ్రమ లకు ప్రారంభోత్సవం చేశారు. పారిశ్రామికవాడలో రూపొం దించబడిన ఉత్పత్తుల ఎగ్జిబిషన్ స్టాల్స్ మంత్రి తిలకించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకుంటున్న ప్రజలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం 10వ సంవత్సరంలో అడుగుపెడుతున్న తరుణంలో పరిశ్రమలు, విద్యా, వైద్యం, తాగునీరు, సాగునీరు, పర్యావరణం, పచ్చదనం, సంక్షేమాభివృద్ధి రంగాలలో తెలంగాణ రాష్ట్రం భారతదేశంలోనే అగ్ర భాగాన ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర, సమ్మిళిత, సమీకృత, సమతుల్యత అభివృద్ధి జరుగుతున్నదని, 75 సంవత్సరాలలో ఏ రాష్ట్రంలో కూడా జరగని అభివృద్ధి పనులు తెలంగాణలో జరిగాయని, సెంటర్ ఫర్ సైన్స్ సంస్థ కొన్ని ప్రాతిపదికలపై తెలంగాణ రాష్ట్రం అగ్రభాగాన నిలిచిందని తన నివేదికలో పేర్కొందన్నారు. బిజినెస్ ర్యాంకింగ్ లో పరిశ్రమలకు సంబంధించిన సత్వర అనుమతులు ఇస్తున్నామని, టీఎస్ ఐపాస్ విధానం ద్వారా మొదటి రోజే పరిశ్రమలకు సంబంధించిన పనులు మొదలు పెట్టవచ్చని, స్వీయ ధ్రువీకరణ ద్వారా అనుమతిస్తామని చెప్పారు. ప్రభుత్వం పరిశ్రమలకు 15 రోజులలో అనుమతులు ఇవ్వకపోతే 16వ రోజు నుండి రోజుకు1వెయ్యి రూపాయలు చొప్పున జరిమానా వసూలు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. అమెరికాలో కూడా ఇలాంటి పాలసీ లేదని అమెరికన్ పారిశ్రామికవేత్తలు తనతో అన్నట్లు, ప్రపంచంలోనే అత్యుత్తమ పారిశ్రామిక విధానాన్ని పాటిస్తున్నామని ఆయన తెలిపారు. పర్యావరణం సంబంధించి 240 కోట్ల మొక్కలు నాటామని, 5 లక్షల 13 వేల ఎకరాల కొత్త అడవి ఏర్పడిందని, 7.7% అడవి పెరిగిందని, ఇది ముఖ్యమంత్రి ఘనతేనని, పర్యావరణం పట్ల ఆయనకున్న ముందు చూపే దీనికి నిదర్శనమని, పల్లె ప్రగతిలో గ్రామ సీమలను అభివృద్ధి పరచామని, పట్టణ ప్రగతిలో స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులు కూడా తెలంగాణ సొంతం చేసుకున్నదని అన్నారు. రజినీకాంత్ హైదరాబాదును చూస్తే న్యూయార్క్ లాగా ఉందని ప్రశంసించడమే ఇందుకు కారణమని, పక్కనే ఉన్న గుజరాత్ లో పవర్ హాలిడే ఉందన్నారు. మనం 10 శాతం గ్రీన్ బడ్జెట్ ఏర్పాటు చేసి పర్యావరణహితం కోసం పాటుపడుతున్నామని, గ్రీన్ బడ్జెట్ చట్టంలో ప్రతిపాదించామని అన్నారు. గత 66 ఏళ్లలో జరిగిన పని ఈ తొమ్మిదేళ్లలోనే ముఖ్యమంత్రి నాయకత్వంలో తెలంగాణలో జరిగిందని, అమెరికా ఇంజనీర్లు సైతం కాళేశ్వరం ప్రాజెక్టుపై అభినందించడం, 1850 ఎకరాల దండు మల్కాపురం పారిశ్రామిక సమూహంలో త్రాగునీరు అందిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. వ్యవసాయ, ఐటి ఉత్పత్తులలో ముందున్నామని, 68 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం నుండి, నేడు మూడున్నర కోట్ల మెట్రిక్ వరి ధాన్యం పండించే స్థితికి ఎదిగామని, ఇది అతి పెద్ద విజయమన్నారు. తెలంగాణ రాకముందు ఎలా ఉందో.. వచ్చాక ఎలా ఉందో ప్రతి ఒక్కరూ అన్ని రంగాలలో పరిశీలించి ఆలోచించాలని, తెలంగాణ సాధించిందని, మునుగోడు, చౌటుప్పల్ పరిసర ప్రాంతాల స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, దండు మల్కాపూర్ పారిశ్రామిక పార్క్లో ఏర్పాటు చేసిన స్కిల్ బిల్డింగ్ సెంటర్లో యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తామని, తెలియజేస్తూ ప్రభుత్వం అందించే రాయితీలను అందిపుచ్చుకొని పరిశ్రమల స్థాపనకు కృషి చేయాలని, ఉపాధి అవకాశాలతో పాటు సమాజాభివృద్ధికి పాటుపడాలని ఈ సందర్భంగా పారిశ్రామికవేత్తలను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, ఎమ్మెల్సీలు అలుగుబెల్లి నరసింహారెడ్డి, కోటిరెడ్డి, శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, పైళ్ళ శేఖర్ రెడ్డి, గాదరి కిషోర్, చిరుమర్తి లింగయ్య, రాష్ట్ర ఐటీ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ జయేశ్ రంజన్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, టీఎస్ ఐఐసీ చైర్మన్ బాలమల్లు, రాష్ట్ర గీత కార్మిక సొసైటీ చైర్మన్ పల్లె రవికుమార్, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, ట్రై కార్ చైర్మన్ రామచంద్రనాయక్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారి, టీఐఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ సుధీర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు. గ్రామీణ పారిశ్రామిక, చేనేత రంగాలకు చెందిన వారికి అవార్డులను బహుకరించారు.

## మూగ జీవుల వీధి కుక్కలను దత్తత తీసుకున్న వారికి గణ సన్మానం: కార్పొరేటర్ బండారి మంజుల రవీందర్



**పిర్జాదిగూడ, జూన్ 6 (వాయిస్ టుడే):** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సాహం లో వీధి కుక్కల దత్తత తీసుకునే కార్యక్రమంలో ఈరోజు పిర్జాదిగూడ నగరపాలక సంస్థ పరిధిలో 15వ డివిజన్ వాసులు కర్ణం ప్రశాంత్, ఆకుతోట రాఘవేందర్, శ్రీనివాస్, వీరు వీధి కుక్కలను దత్తత తీసుకోవడం జరిగింది వీరు మూవజీవుల జంతు ప్రేమికులు వీరికి 15వ డివిజన్ కార్పొరేటర్ బండారి మంజుల రవీందర్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా టిఆర్ఎస్ నాయకులు దంతూరి వెంకటేష్ గౌడ్ మదన్ మోహన్ రెడ్డి, లింగం స్వామి, 15వ డివిజన్ యూత్ అధ్యక్షులు బత్తి సుమిత్ పాల్ రెడ్డి, మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## హౌసింగ్ బోర్డ్ కాలనీలో నవరత్నాల పార్కు వాకింగ్ ట్రాక్ పనులను పరిశీలిన



**భువనగిరి, జూన్ 6 (వాయిస్ టుడే ప్రతినిధి):** భువనగిరి పట్టణంలో 10వ వార్డు హౌసింగ్ బోర్డ్ కాలనీ టీటీడీ కల్యాణ మండపం గ్రౌండ్ లో నూతనంగా నిర్మిస్తున్న నవరత్నాలు పార్కును వాకింగ్ ట్రాక్ బుద్ధుని విగ్రహా పనులను స్థానిక కౌన్సిలర్ మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ పార్కు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉన్న సీనియర్ సిటిజెన్లు రిటైర్డ్ ఉద్యోగస్తులకు మహిళలకు యువకులకు అందుబాటులో ఉండే విధంగా నవరత్నాల పార్కును వాకింగ్ ట్రాక్ ను నిర్మాణం చేయిస్తున్నామని సీనియర్ సిటిజెన్లు, బైపాస్ రోడ్డు మీద వాకింగ్ చేయడం వల్ల చాలా ప్రమాదాలకు గురి కావడం జరిగడం తన దృష్టికి వచ్చిందన్నారు. వార్డు ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా పిల్లలకు వయోవృద్ధులకు మహిళలకు సాయంత్రం సమయంలో ఆహ్లాదకరంగా వాకింగ్ చేసుకోవడం కోసం సిట్టింగ్ బెంచీలు నిర్మాణం చేపిస్తున్నామని, ఆ వార్డు ప్రజలు కూడా ఈ నవరత్నాలు పార్కును సద్వినియోగం చేసుకోవాలని, చెట్లను పరిరక్షించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో 26వ వార్డు కౌన్సిలర్ ఈరపాక నరసింహ సుజాత్ అలీ కౌసర్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి పోత్నక్ ప్రమోద్ ప్రత్యేక పూజలు



**భువనగిరి, జూన్ 6 (వాయిస్ టుడే ప్రతినిధి):** భువన గిరి పట్టణ బహార్ పేట్ వంజరివాడ పోచమ్మ గుడి పునర్నిర్మాణం సందర్భంగా మంగళవారం రోజు పోచమ్మతల్లి విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ కుటుంబ సమేతంగా పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక ప్రత్యేక పూజలు చేశారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ కుటుంబ సమేతంగా అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్ట ణంలోని మొట్టమొదటిగా వెలిసిన పోచమ్మ తల్లి అమ్మ వారు బహార్ పేటలోని ఆలయం, గత కొన్ని సంవ త్సరాల క్రితం నిర్మించబ డిన ఆలయం కాబట్టి ఆల యాన్ని పునర్ నిర్మాణం చేయాలని పూనుకొని కుల మతాలకు అతీతంగా అందరూ ఏకధాటిమీద ఆలయ పునర్నిర్మా ణం తీసు కొని అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్టాపన చేసుకోవ డం జరిగిందన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బహార్ పేట్ ఇందిరా నగర్, ఎల్బీనగర్, రాంనగర్ హౌసింగ్ బోర్డ్, శంకరయ్య హోటల్, చావుస్ గల్లిలోని గల ప్రాంతాల ప్రజలందరూ అమ్మవారి పూజలో పాల్గొని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బెండ శ్రీకాంత్, కాలియా నాగరాజు, మాయ శ్రీధర్, కరిపే రఘువీర్, ఆముద గణేష్, కిషోర్, శివ, రాజు, గడ్డం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నిరు.

## రాష్ట్ర పారిశ్రామిక ప్రగతి ఉత్సవం

**కుముఖ్య అతిథిలుగా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్**



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 6, (వాయిస్ టుడే):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక ప్రగతి ఉత్సవం కు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ముఖ్య అతిథిలుగా పాల్గొన్నరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కెసిఆర్ విజన్ తో రాష్ట్రం అన్ని రంగాలలో ప్రగతి సాధించింది. పారిశ్రామిక రంగంలో రాష్ట్రం ఎంతో శరవేగంగా దూసుకుపోతున్నదని అన్నారు. విదేశీ సంస్థలను ఆకర్షించడంతోపాటు కొత్త పరిశ్రమలు ఏర్పాటు సరళీకృతం చేస్తూ టీఎస్ ఐ పాస్ లాంటి విప్లవాత్మక సంస్కరణలు ఎన్నో చేపడుతున్నామన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రిగా కేటీఆర్ చొరవతో తెలంగాణ, పారిశ్రామిక రంగంలో ఊహించని అభివృద్ధి నమోదు చేసిందన్నారు. ఇలా అన్ని రంగాల్లో మనం విజయాలు సాధిస్తూ తెలంగాణ మూడో స్థానంలో నిలిచిందన్నారు. నూతన వరాడి ముందుచూపు లక్ష్యంతో ఒక విజన్ ఉన్న మన ముఖ్యమంత్రి కేసీఆర్ కి మనమందరం రుణపడి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషా, ఎస్పీ భాస్కర్ ,అదనపు కలెక్టర్లు బిఎస్ లత ,మంద మకరంద్ ,జెడ్పీ సీఈవో రామానుజన్ చార్యులు, ఆర్డీఓ మాధురి, డి ఆర్డఏ లక్ష్మినారాయణ, అడిషనల్ డిఆర్డిఏ నరేష్, డీపీవో దేవరాజ్ ప్రజాప్రతినిధులు, అధికారులు మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాల వాల్ పోస్టర్ను ఆవిష్కరించిన మోహన్ రెడ్డి



**దుబ్బాక (వాయిస్ టుడే):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ 9 సంవత్సరాలు పూర్తి చేసుకొని 10 వ సంవత్సరమూలోకి అడుగు పెట్టిన శుభ సందర్భంగా జూన్ 2 నుంచి తెలంగాణ ప్రభుత్వ దశాబ్ది ఉత్సవాల వాల్ పోస్టర్ను బి ఆర్ ఎస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం నాయకులు ప్రజాహిత ఫౌండేషన్ చైర్మన్ మామిడి మోహన్ రెడ్డి ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 సంవత్సరాల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను వివరించడానికి దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు, దేశంలో ఏ రాష్ట్రము చేయని అభివృద్ధి సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు, దేశానికే తెలంగాణ అన్నపూర్ణంగా నిలిచిందని అన్నారు. దుబ్బాక నియోజకవర్గంలోని ప్రతి గడపగడపకు సంక్షేమ పథకాలను వివరిస్తామని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకొస్తామని అభివృద్ధి సంక్షేమ పథకాలే పార్టీని గెలిపిస్తాయని అన్నారు.....

## బెంగళూరులో గోదావరిఖని యువతీ హత్య..?



**పెద్దపల్లి జిల్లా, గోదావరిఖని, జూన్ 06 (వాయిస్ టుడే న్యూస్):** గోదావరిఖనిలోని మేదరు బస్తికి చెందిన రాజస్థాన్ వ్యాపారి కుమార్తె బెంగళూరులోని తన గదిలోమంగళవారం హత్యకు గురైనట్లు తెలిసింది. బెంగళూరులో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్న సదరు యువతిని తెలిసినవారే హత్య చేసి ఉంటారని తెలుస్తుంది, సమాచారం అందడంతో కుటుంబ సభ్యులు బెంగళూరుకు బయలుదేరారు. హత్యగా అక్కడి పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించినట్టు తెలుస్తుంది ఈ తెలిసిన కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా ఏడుస్తున్నారు ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియవలసి ఉంది..

# దేశానికే ఆదర్శం టి.ఎస్.ఐపాస్

## డి.ఐ. సి.సి.ఐ మెదక్ జిల్లా కో ఆర్డినేటర్ దుర్గాప్రసాద్



మెదక్, జూన్ 6, 2023 వాయిస్ టుడే న్యూస్: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల లో బాగంగా మెదక్ జిల్లా గజ్వేల్ నియోజకవర్గం మనోహర బాద్ మండలం ముప్పిరెడ్డి పల్లి లోని జిల్లా పరిశ్రమల అధికారి క్రిష్ణ మూర్తి అధ్వర్యంలో సాన్నోపి హెల్త్ కేర్ ఇండియా లిమిటెడ్ కంపెనీ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన పారిశ్రామిక ప్రగతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి హాజరైన డిఐసిసి మెదక్ జిల్లా కోర్డినేటర్ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దళితులు పారిశ్రామిక వేత్తలుగా ఎదగడానికి అనుకూల పరిస్థితులను కల్పించడం జరిగింది అన్నారు. ఎస్సీ ఎస్టీ లకు తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సాహాన్ని అందిస్తుంది అనీ,అందులో భాగంగానే దళిత మహిళా పారిశ్రామిక వేత్తలకు 45% పురుషులకు 35% శాతం సబ్సిడీని,అలాగే ఋణ వడ్డీ మీద 9 సబ్సిడీని కూడా అందించిన ఏకైక మొదటి రాష్ట్రం తెలంగాణ అనీ, ఈ విధానాన్ని తరువాత ఎన్నో రాష్ట్రాలు అనుకరించాయని తెలిపారు.అలాగే కరెంట్ మీద కూడా సబ్సిడీని అందిస్తుంది అన్నారు.కాంట్రాక్టర్ డెవలప్మెంట్ లో ప్రోగ్రాంలో భాగంగా తెలంగాణా ప్రభుత్వ సహకారంతో 80 మంది సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విద్యార్థుల కు, 82 రోజుల పాటు ట్రైనింగ్ ఇచ్చి వారిని కాంట్రాక్టర్లుగా మార్చడం జరిగింది అన్నారు.అందులో భాగంగానే తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని శాఖలలో ఎస్సీ లకు 15%, ఎస్టీలకు 7%, వడ్డెరలకు 3% కాంటాక్ట్స్ ఇవ్వాలని ప్రభుత్వ జీవో నెంబర్ 59 ను జారీ చేసిందని తెలిపారు., హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్బి మరియు డిఐసిసిఐ సంయుక్త కృషితో ఇండియాలోనే మొట్టమొదటిసారిగా జెట్టింగ్ మెషీన్‌లను మన హైదరాబాద్‌లో అందుబాటులోకి తేవడం జరిగింది. మ్యాన్యువల్ స్కానింగ్ స్కావెన్ గింగ్ని తగ్గించడం దీని ముఖ్య ఉద్దశమన్నారు.దళితులను పారిశ్రామిక వేత్తలుగా మార్చే ప్రక్రియలో ఇది ఒక చారిత్రాత్మక ఘట్టం అని కొనియాడారు.ఇందులో భాగంగా 70 మంది ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ఓపెన్ టెండర్ ద్వారా ఆహ్వానించింది,ఇందుకు గాను ఒక్కో వాహనానికి ఎస్బిఐ బ్యాంక్ 20 లక్షల రుణాన్ని అందించిందని తెలిపారు.దీని ద్వారా 70 మంది దళితులు కాంట్రాక్టర్ లుగా మారారని, ఇది మనమంతా గర్వించదగ్గ విషయం అని అన్నారు. పద్మశ్రీ నర్రా రవికుమార్ గారి సారధ్యంలో డి ఐ సిసిఐఎంతో సమర్థవంతంగా పారిశ్రామిక వేత్తలను తయారు చేస్తుందని తెలిపారు. అలాగే ఎన్నో అభివృద్ధి పథకాలు ప్రారంభించి తెలంగాణ రాష్ట్రం దేశానికే మార్గదర్శకం అయిందని ఆయన కొనియాడారు. పరిశ్రమల ఏర్పాటుకు అనుకూల వాతావరణం కల్పించడం, టీఎస్ఐ పాస్ ద్వారా ఏకగవాక్ష పద్ధతిన సులభతరంగా అన్ని రకాల అనుమతులివ్వడంతో పాటు 24 గంటల విద్యుత్ నీళ్ళు రాయితీలు అందిస్తూండడం ద్వారా నేడు విదేశి సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి పరిశ్రమల స్థాపనకు ముందుకొస్తున్నాయని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ దేశ ఆర్థిక ప్రగతికి పునాది వ్యవసాయం, పరిశ్రమలు, సేవా రంగాలని, ఒక చక్కటి విజన్ తో పరిశ్రమలు నెలకొల్పుతున్న పారిశ్రామిక వేత్తలకు సెల్యూట్ చెప్పారు. పరిశ్రమలు నెలకొల్పాలంటే భూమి, రోడ్డు, విద్యుత్, నీళ్లు, పెట్టుబడి, వృత్తి నైపుణ్యత గల కార్మికులుతో పాటు నేను నిరంతరాయంగా పరిశ్రమను నడుపుతానే ద్రుడ సంకల్పం ఉండాలని అప్పుడే ఆర్థిక అభివృద్ధిలో పరిశ్రమ ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నే అత్యుత్తమ ఉత్పదాన చేయడం తో పాటు మన్నెకలో ఉత్తమ స్థానంలో నిలిచిన సిరివిన్ ఆటో స్పేరుస్ పరిశ్రమ అధినేత సిహెచ్‌బాబ్ రావును, సిడ్ కంపేని సత్యనారాయణను , రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పారిశ్రామిక వేత్తగా ఎంపిక చేసి తెలంగాణ దశాబ్ది పారిశ్రామిక ప్రగతి ఉత్సవాల్లో ఘనంగా మెమెంటో తో సత్కరించి శాలువాతో సన్మానించారు. అనంతరం డిస్టిక్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ కోఆర్డినేటర్ దుర్గాప్రసాదను ఉత్తమ ఏనాలాసిస్ట్‌గా ఎంపిక చేసి పారదర్శకంగా దళితులకు టిఐపాస్ ద్వారా కొత్త పరిశ్రమలు ఏర్పాటుకు బోధపడే విధంగా తమ వంతు కృషి చేయడంతో దుర్గాప్రసాద్‌ను ఎంపిక చేసి రాష్ట్రస్థాయిలో సత్కరించి సన్మానించారు. ఉత్తమ పారిశ్రామిక వేత్తలకు, ప్రజా ప్రతినిధులకు, ప్రభుత్వ అధికారులను మెమెంటో, శాలువాలతో సన్మానించారు . అక్కడ ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మహిళా కమిషన్ చైర్మన్ సునీత లక్ష్మారెడ్డి, కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ దేవేందర్ రెడ్డి, ఎఫ్డిసి చైర్మన్ వంటెర్ ప్రతాప్ రెడ్డి,అదనపు కలెక్టర్లు ప్రతిమ సింగ్, రమేష్, పరిశ్రమల శాఖా అధికారులు, గడా ప్రత్యేఖాదికాది ముత్యం రెడ్డి, అర్డిఓ శ్యాం ప్రకాష్, గడ్డం ప్రశాంత్ కుమార్, జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు చంద్ర గౌడ్, ఎడి మైన్స్ జయరాజ్, డిఆర్ డిఓ శ్రీనివాస్, ఎంపిపి పురం నవనీత రవీ ముదిరాజ్, మనోహరాబాద్ సర్పంచ్ మహిపాల్ రెడ్డి ముప్పిరెడ్డిపల్లి సర్పంచ్ ప్రభావతి పెంటయ్య, ఆత్మా కమిటీ చైర్మన్, ఎంపిపి ప్రజా ప్రతినిధులు, వివిధ పరిశ్రమల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## అవయవ దానం చేసిన బిజిఆర్ ఫౌండేషన్ డైరెక్టర్ అంజనారెడ్డి



మక్తల్ జూన్ 06 (వాయిస్ టుడే): మక్తల్ బిఆర్ఎస్ నేత శ్రీ వర్కటం జగన్నాథ్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా జీవన్ దాన్ అవయవ దాన కేంద్రానికి విజెఆర్ ఫౌండేషన్ డైరెక్టర్ అంజనారెడ్డి తో పాటు 55 మంది విజెఆర్ వాలంటీర్స్ అవయవ దానం చేశారు. ఈ సందర్భంగా జీవన్ దాన్ సమస్త ప్రతినిధులు మరియు వర్కటం వాలంటీర్లుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజే శారు. ఈ సందర్భంగా వర్కటం మాట్లాడుతూ మక్తల్ నియోజక వర్గంలోని ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మీ ఆధార అభిమానాలు ఎల్లప్పుడు ఇలాగే ఉండాలని కోరారు.

## ప్రారంభమైన దండు మారెమ్మ జాతర బోనాల ఉత్సవాలు

మక్తల్ జూన్ 06 (వాయిస్ టుడే): నారాయణపేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీ దండు గ్రామంలో ఈరోజు మంగళవారము అంగరంగ వైభవంగా దండు మారెమ్మ అవ్వ జాతర బోనాలతో ఆడపడుచులు బయలుదేరగా డోలు తప్పెట్లు జింకీలు తో పూజారులు గ్రామంలో ఇల్లు తిరిగి మొక్కుబడి యాటలకు బండారు వేసి గ్రామస్తులు భక్తులు గ్రామ పెద్దలు యువకులు పెద్ద ఎత్తున ఊరేగింపుగా బయలుదేరి దండు మారెమ్మ అవ్వను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అఖిల రాజశేఖర్ రెడ్డి మధుసూదన్ రెడ్డి శాంతిరెడ్డి పల్లెర్ల చెన్నప్ప రాములు కిష్టప్ప నాగరాజు వెంకటరెడ్డి గుడి పూజారులు గ్రామస్తులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ



వేములవాడ, జూన్ 6 (వాయిస్ టుడే): వేములవాడ రాజన్నను దర్శించుకోవడం కొరకు దూర ప్రాంతాలనుండి వేల సంఖ్యలో భక్తులు ఇక్కడికి వచ్చి స్వామి వారిని దర్శనం చేసుకున్న తర్వాత బద్ది పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించడం ఇక్కడ ఆనవాయితీగా వస్తున్న ఆచారం, మంగళవారం రోజున వేల సంఖ్యలో భక్తులు నెత్తిన బోనం ఎత్తుకొని డప్పు చప్పుళ్ళతో పూనకాలతో, నృత్యాలు చేస్తూ అమ్మవారికి ఓడి బియ్యం, కళ్ళు శాఖ, గొర్రె పోతుల జడతాలు, అమ్మవారికి పట్నం వేసి తమ ఇష్టదైవానికి ఎంతో భక్తి శ్రద్ధలతో మొక్కలను తీర్చుకుంటారు.బద్ది పోచమ్మ అమ్మవారి దర్శనానికి వేల సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయ అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

## 10,000 కోట్లతో రెడ్డికార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేయాలి

### రెడ్డి ఆత్మీయ సమ్మేళనంలో రెడ్డి సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఏనుగు సంతోష్ రెడ్డి డిమాండ్



**కరీంనగర్, జూన్ 06 (వాయిస్ టుడే):** కరీంనగర్ జిల్లా అధ్యక్షులు వంచ సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన రెడ్ల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న సంతోష్ రెడ్డి మాట్లా డుతూ 2018లో తెరాస ఇప్పుడు బిఆర్ఎస్ తన పార్టీ మేనిఫెస్టోలో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని తన ప్రభుత్వం ఏర్పడి నాలుగున్నర సంవత్సరాలైనా ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం లేదని ఆయన అన్నారు ఈ నెలాఖరు వరకు మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోతే రెడ్డి సంఘం ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని అయినా అన్నారు పార్టీలకతీతంగా ప్రతి రెడ్డి బిడ్డ రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసే విధంగా ఉద్యమించాలి అన్నారు ఏ కార్యక్రమం ఇచ్చిన జరిగే ఉద్యమానికి సహకరించాలన్నారు రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోతే తాము తీసుకునే భవిష్యత్ కార్యాచరణకు ఇప్పుడున్న ఎమ్మెల్యేలు సహకరించకపోతే రాజకీయ బొంద పెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వంచ సుదర్శన్ రెడ్డి రాష్ట్ర అధ్యక్షులు ఏనుగు సంతోష్ రెడ్డి ఆర్‌బివిఆర్ఆర్ అధ్యక్షులు నరహరి జగ్గారెడ్డి కాంగ్రెస్ నగర అధ్యక్షులు నరేందర్ రెడ్డి అంబటి జోజి రెడ్డి అధ్యక్షులు బొంపల్లి రాఘవరెడ్డి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లబెల్లి కరుణాకర్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధి తిరుపతిరెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేకులపల్లి రవీందర్ రెడ్డి ఆర్‌బి విఆర్ఆర్ ప్రధాన కార్యదర్శి బండ గోపాల్ రెడ్డి ట్రెజరర్ మధుకర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు చింతల శ్రీనివాస్ రెడ్డి వేణుగోపాల్ రెడ్డి భాస్కర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి గోగూర్ బాపురెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి కాంతాల సత్యనారాయణ రెడ్డి దొడ్డ లచ్చిరెడ్డి నల్ల కొండల రెడ్డి కాటం సంపత్ రెడ్డి పుల్లారెడ్డి రెడ్డి సంపత్ రెడ్డి వంగల లక్ష్మారెడ్డి కర్ర జలపతి రెడ్డి మూల ప్రభాకర్ రెడ్డి జగన్నాథ రెడ్డి చుక్కారెడ్డి దాసరి రాంరెడ్డి పాల్గొన్నారు.

## ఓగులాపూర్‌లో గ్రామ దేవతల విగ్రహాలకు జలాభిషేకం




**చిగురుమామిడి (వాయిస్ టుడే):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఓగులాపూర్ గ్రామం లో ఈనెల 7న పున ప్రతిష్ట చేసే గ్రామదేవతల విగ్రహాలకు మంగళవారం మహిళలు పెద్ద ఎత్తున నీళ్ల బిందెలతో వచ్చి జలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా అర్చకుల మంత్రోత్సవాల మధ్య గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయం వద్ద జలాభిషేకం నిర్వహించారు. కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం నిర్వ హించే (బొడ్రాయి) గ్రామదేవతల పున ప్రతిష్టకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని సర్పంచ్ బోయి ని శ్రీనివాస్, ఉపసర్పంచ్ కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిలు కోరారు.హెూమం పూజ, కుంకుమ పూజ తదితర కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. బొడ్రాయి జాతర విజయవంతనికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోయిని శ్రీనివాస్, ఉపసర్పంచ్ కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ కోమటిరెడ్డి జైపాల్ రెడ్డి, రిటైర్డ్ అధికారి తాటిపల్లి ఈశ్వరయ్య,వార్డు సభ్యుడు బద్దం సంతోష్ రెడ్డి, బద్దమోహన్ రెడ్డి, మాధవరెడ్డి, అనంతరెడ్డి, సుధాకర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,గట్టు మధు, అంజయ్య, బీరయ్య, లక్ష్మణ్, జెల్లా రాజయ్య, ముంజ రాజయ్య, దొడ్ల రాజు, ముస్కు మహిపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బూడిద సదాశివ, బద్ధం ప్రవీణ్ రెడ్డి, నారాయణరెడ్డి, ఉల్లి శ్రీనివాస్ గౌడ్, ఉల్లి విగ్నేష్, శంకర్, సతీష్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చేవెళ్ల నుండి హైదరాబాద్ వెళ్తున్న కార్ బోల్తా




**చేవెళ్ల, జూన్ 6, (వాయిస్ టుడే):** రాంగ్‌రూట్‌లో వేగంగా వచ్చిన కారు ట్రక్కును ఢీ కొట్టిన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ ప్రమాదం లో ఎండి. ఉబిడ్స్ (24)అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా కారులో ఉన్న మిగతా నలుగురు గాయాల పాలయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మంగళవారం ఉదయం 6:30 సమయంలో హైదరాబాద్ నుంచి పరిగి వెళ్తున్న ట్రక్కును, చేవెళ్ల నుంచి హైదరాబాద్ వైపు వెళుతున్న హెూండా సిటీ కారు రాంగ్ రూట్ లో వెళ్లి మంగళవారం ఉదయం ఢీ కొట్టింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న హైదరాబాద్ చెందిన ఎండి. ఉబిడ్స్ మృతి చెందగా, మహమ్మద్ కాజా(32) ఎండి ఇస్మాయిల్(25) ఇబ్రహీం(31) ఎండి నహీం(25) గాయాల పాలయ్యారు ట్రక్కులో ఉన్న వ్యక్తులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు ఈ మేరకు ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రాంగ్ రూట్ లో వెళ్లడం ప్రమాదకరమని ఎన్ని అవగాహన కార్యక్రమాలు చేపట్టిన ఎక్కడో ఒకచోట రాంగ్ రూట్ లో వెళ్లి ప్రమాదాలకు బలవుతూనే ఉన్నారు. ప్రస్తుతం ఈ ఘటన కూడా రాంగ్ రూట్ లో వెళ్లి ప్రమాదానికి గురైనట్లుగా పోలీసు వారు తెలిపారు.



## రామగుండం కార్పొరేషన్ లో కొత్త వాహనాలను ప్రారంభించిన.. ఎమ్మెల్యే చందర్..!

**పెద్దపెల్లి జిల్లా, (వాయిస్ టుడే న్యూస్):** రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం కొత్తగా వచ్చిన కంపాక్టర్ వాహనం , జెట్టింగ్ యంత్రం, చైన్‌జెసిబి యంత్రాలను జెండా ఊపి ప్రారంబించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తరువాత ప్రవేశ పెట్టిన పట్టణ ప్రగతి పథకం తో పట్టణ స్థానిక సంస్థలు బలోపేతం అవుతున్నాయని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ నగర స్థాయిలో రామగుండం నగర పాలక సంస్థ లో కూడా ఆధునిక వాహనాలతో పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టడం జరుగుతుందని అన్నారు. రామగుండం నగరానికి మంజూరైన పట్టణ ప్రగతి నిధులు వెచ్చించి రూ. 1.5 కోట్లతో ఈ ఆధునిక వాహనాలు కొనుగోలు చేసి పారిశుద్ధ్య నిర్వహణకు ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. ఈ వర్షా కాలంలో అపరిశుభ్రతతో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉన్నందున నగర పాలక సంస్థ ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణా చర్యలు చేపట్టడానికి ఈ వాహనాలు ఉపయోగపడతాయని అన్నారు. మేయర్ బంగి అనిల్ కుమార్ మాట్లాడుతూ తమ పాలక వర్గ హయాంలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి చెత్త సేకరణకు డివిజన్‌కు ఒక ఆటో ట్రాలీ కేటాయించినట్లు తెలిపారు. చెత్త రీ సైకిలింగ్ కొరకు కంపాక్టర్, కాలువల్లో పూడిక తీతకు చైన్ జె సి బి , భూగర్భ మురుగు నీటి కాలువలను శుభ్రం చేయడానికి జెట్టింగ్ యంత్రాలు ఉపయోగపడతాయని అన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా కొత్త వాహనాలు ప్రవేశ పెడుతూ పారిశుద్ధ్య విభాగాన్ని పరిపుష్టం చేస్తున్నట్లు తెలిపారు. నగర పాలక సంస్థ కమిషనర్ బి. సుమన్ రావు మాట్లాడుతూ కొత్త వాహనాలను సమర్ధవంతంగా వినియోగించి పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ధాతు శ్రీనివాస్ , జనగామ కవితా సరోజినీ, బాల రాజ్ కుమార్ , మేకల సదానందం పారిశుద్ధ్య కార్మిక సంఘ నాయకులు మరళీధర రావు, యాకయ్య, పారిశుద్ధ్య తనిఖీ అధికారి శ్యామ్ , శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శం అమ్మ..!

### మెడికల్ కాలేజీకి దేహాదానం.. నేత్ర దానంతో ఇద్దరికి చూపు
### కుటుంబాన్ని అభినందించిన సదాశయ ఫౌండేషన్



**పెద్దపల్లి జిల్లా: (వాయిస్ టుడే న్యూస్):** గోదావరిఖనికి చెందిన ప్రముఖ డాక్టర్ ముత్తులింగం కూతురు సబ్బని సరస్వతి(65) అనారోగ్యంతో మృతి చెందగా, సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆమె నేత్రాలను దానం చేయడంతో పాటు మెడికల్ కాలేజీకి కూడా ఆమె పార్థివ దేహాన్ని కుటుంబ సభ్యులు అప్పగించి ఆదర్శంగా నిలిచారు. ప్రస్తుతం ఖిల్లా వరంగల్ లో సబ్బని సరస్వతి నివాసం ఉంటున్నారు. కాగా, గతంలో

సరస్వతి తల్లి మరణించిన సందర్భంలో ఆమె తల్లి పార్థివ దేహాన్ని సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీ అప్పగించారు. ఈ సందర్భంగా సరస్వతి కూడా తన మరణానంతరం నేత్ర దానంతోపాటు దేహా దానం చేస్తానని సదాశయ ఫౌండేషన్ కు అంగీకార పత్రాన్ని రాసి ఇచ్చారు. ఆమె కోరిక మేరకు సదాశయ ఫౌండేషన్ అధ్యక్షుడు టి.శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో సదాశయ ఫౌండేషన్ చేపడుతున్న సేవలు సమాజానికి స్ఫూర్తి దాయకమని కొనియాడారు. మెడికల్ కాలేజీ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ డాక్టర్ నజియా అంజుమ్ శరీరదాతకు పూలదండ వేసి నివాళులర్పించారు. శరీరదాత భర్త రాజేందర్, కుమార్తెలు, అల్లుండ్లు మాధవి, మోహన్, రజిత, అభిషేక్, స్మిత, అజయ్, సోదరులు సురేష్, డాక్టర్ రమేష్, శ్యామ్, వారి కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు రమేష్, డాక్టర్ భీష్మాచారి, రాజమౌళి, చంద్రమౌళి, కే.యస్.వాసు, అన్నపూర్ణ, సాగంటి మంజుల, నిమ్మ శ్రీనివాస్ అభినందించారు.

## ముత్యం రెడ్డి గారి ఆశయ సాధనకై దుబ్బాక నియోజకవర్గంలో మీ ఆత్మగౌరవ యాత్రలో 75 వ రోజు



**దుబ్బాక (వాయిస్ టుడే):** సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం కేంద్రంలోని 75వ రోజు భాగంగా దుబ్బాక మండలం గ్రామంలో హాత్తు సే హాత్ జోడు యాత్రలో భాగంగా. గంభీర్ పూర్ గ్రామంలో మినీ మార్కెట్ గోదాం కట్టించిన ఘనత మన స్వర్గీయ మాజీ మంత్రివర్యులు చెరుకు ముత్యం రెడ్డి గారి ఘనతే అని దుబ్బా క నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారు పేర్కొన్నారు. సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు మేలు చేకూరే అంశాలను తెలియజేశారు ఇందిరమ్మ ఇంటికి 5 లక్షల సహాయం రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఇంట్లో ఇద్దరూ వృద్ధులు ఉంటే కనీస పెన్షన్ 5000 రూపాయలు ఆడబిడ్డకు 500 కె గ్యాస్ సిలిండర్ మొదటి ఏడాది రెండు లక్షల ఉద్యోగాల భర్తీ కాంగ్రెస్ పార్టీని గెలిపిద్దాం రైతు రాజ్యాన్ని స్థాపిద్దాం. హస్తం పేదల నేస్తం అని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు...

## గుండెపోటుతో భక్తురాలు మృతి



**వేములవాడ, జూన్ 6 (వాయిస్ టుడే):** వేములవాడ రాజన్న ను దర్శించుకునేందుకు కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం, లింగాపూర్ గ్రామానికి చెందిన లక్ష్మి అనే మహిళ తన కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం రాజన్న సన్నిదికి చేరుకుంది. సోమవారం భక్తుల రద్దీ ఉండడంతో మంగళవారం ఉదయం దర్శనం కోసం వెళ్తున్న సమయం లో లక్ష్మి గుండెపోటుతో ఒక్కసారిగా కుప్పకూలింది.అప్పటికే లక్ష్మి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఆలయ సిబ్బంది గుర్తించి మృత దేహాన్ని స్వగ్రామానికి తీసుకెళ్లిన కుటుంబ సభ్యులు.

# క్వారీ పనులను అడ్డుకున్న వడ్డెర కులస్తులు

## గుట్ట తవ్వకాలతో ఉపాధి కోల్పోతామంటూ ఆవేదన... ప్రభుత్వ అనుమతులతోనే క్వారీ నడిపిస్తున్నామన్న మేనేజర్...

**చిగురుమామిడి (వాయిస్ టుడే):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి పాండవుల గుట్టకు నడుస్తున్న క్వారీ పనులను అక్కడి వడ్డెర కులస్తులు మంగళవారం అడ్డుకున్నారు. గుట్టకు క్వారీ ఏర్పాటు చేయడంతో తాము జీవనోపాధిని కోల్పోతున్నామని, వెంటనే అట్టి క్వారీ పనులను నిలిపివేయాలని క్వారీ యజమానులను అడ్డుకున్నారు. అట్టి గుట్టకు బండరాయి కొట్టుకుని జీవనం సాగిస్తున్న తమకు గ్రానైట్ రాకతో రోడ్డున పడే పరిస్థితి ఉందని ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్,స్థానిక అధికారులు స్పందించితమకు న్యాయం చేయాలని వడ్డెర కులస్తులు కోరారు. క్వారీ మేనేజర్ కర్ణాకర్ రెడ్డి మాట్లాడుతూ తాము ప్రభుత్వం నుండి అన్ని అనుమతులు తీసుకున్నకే పనులు చేస్తున్నామని, క్వారీ



పనులు అడ్డుకొని తమను నష్టపరుస్తున్నారని క్వారీ యజమాని కరుణాకర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వడ్డెర కులస్తులకు ఉపాధి కావాలనుకుంటే తమకు పనికిరాని బండను కొట్టుకొని ఉపాధి పొందవచ్చని పేర్కొన్నారు. తమ క్వారీ పనులు అడ్డుకోవద్దని వడ్డెర కులస్తులకు క్వారీ యజమాని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వడ్డెర జన చైతన్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల వెంకటేష్, చిగురుమామిడి మండల అధ్యక్షుడు అల్లెపు సంపత్, మండల ఉపాధ్యక్షులు అల్లపు జంపయ్య, బొమ్మనపల్లి గ్రామ అధ్యక్షుడు అల్లపు చిన్న ఎల్లయ్య, మండల కౌశధికారి గొల్లని ప్రశాంత్, కార్యవర్గ సభ్యులు కస్తూరి శీను,ఓర్సు సమ్మయ్య, గొల్లోని సమ్మయ్య, గొల్లేని రవి, బొంత సమ్మయ్య, దున్నపోతుల తిరుపతి, సురేష్, హల్లెపు కనకయ్య, గొల్లేని బాలయ్య, ఓర్సు రాజు, గొల్లెని రాజు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని యువతి ఆత్మహత్య



**చేవెళ్ల, జూన్ 6 (వాయిస్ టుడే):** ప్రేమించిన వ్యక్తి వేరొక యువతిని పెళ్లి చేసుకున్నాడని మనస్థాపం చెంది.. యువతి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కేతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చంద్రయ్య గ్రామంలో నివాసమంటూ మేస్త్రీ పనులు చేసుకుంటూ నివాసముంటున్నాడు. కూతురు అపర్ణ 20 కేతిరెడ్డిపల్లి జడ్పీహెచ్ ఎస్ పాఠశాలలో ప్రైవేట్ టీచర్ గా పనిచేస్తుంది. అదే గ్రామానికి చెందిన బజార్ శివ తండ్రి నరసింహులు 24 కొంతకాలంగా అమ్మాయిని ప్రేమిస్తున్నాడు. అమ్మాయిని ప్రేమ పేరుతో నమ్మబలికి ఇటీవల అతని మేనమామ కూతుర్ని పెళ్లి చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న అపర్ణ తట్టుకోలేక సోమవారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో చున్నీతో సీలింగ్ ఫ్యాన్ కోరేసుకొని ఆత్మహత్య చేసుకుంది . శివ అనే వ్యక్తి ప్రేమించి తన కూతురిని పెళ్లి చేసుకుంటానని మోసం చేశాడని తండ్రి చంద్రయ్య మొయినాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## సర్వే నంబర్ 415లో ఉన్న బాలాంజనేయ దేవస్థానం స్థలాన్ని కాపాడండి

### మేయర్ సునీల్ రావు విజ్ఞప్తి చేసిన హనుమాన్ భక్తులు



**కరీంనగర్, జూన్ 6 (వాయిస్ టుడే):** కోతిరాంపూర్ బాలాంజనేయ దేవస్థానము భూమి సర్వే నెం. 415లో కేటాయించిన భూమి కబ్జాకు గురి అయిన దానిని కాపాడాలని ఈరోజు గౌరవ మేయర్ సునీల్ రావు క్యాంప్ ఆఫీసులో కలిసి కబ్జా గుర్రై అక్రమ నిర్మాణం చేపట్టడంతో కోతిరాంపూర్ బాలాంజనేయ స్వామి గుడి భక్తుల తరపున తగిన చర్యలు తీసుకుని ఆక్రమణకు గురైన గుడి భూమిని తగు విచారణ జరిపించి తిరిగి ఆలయమునకు ఇప్పించవలసిందిగా వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దానికి మేయర్ స్పందిస్తూ ఇట్టి విషయము తన దృష్టిలో ఉందని అప్పటికప్పుడే ఆక్రమణకు గురైన స్థలానికి కేటాయించిన ఇంటి నెంబర్ నీ క్యాన్సల్ చేయవలసిందిగా అధికారులకు ఆదేశించారు. ఆ స్థలంలో ఎటువంటి నిర్మాణం జరుగుతున్న వెంటనే కూల్చివేయాల్సిందిగా టౌన్ ప్లానింగ్ అధికారులకు సూచించారు. ఈ విషయంపై మేయర్ సునీల్ రావు వెంటనే స్పందించిన తీరు ప్రశంసనీయం దీనికి మా భక్తులందరి తరపున వారికి కృతజ్ఞతలు అక్రమంగా పత్రాలు సృష్టించి దేవస్థాన భూమిని అమ్మిన కొన్న వారిపై చట్టపైన చర్యలు తీసుకునుటకు కోరనైనది. ఈవినతి పత్రసమర్పణ కార్యక్రమంలో మాజి కార్పొరేటర్ కోడూరి రవీందర్ గౌడ్, బొడ్డు ప్రభాకర్, పైడిపల్లి రాజు, ఎన్ బాలయ్య, పరశురాం గౌడ్, సుంకర శంకర్, కూన రవీందర్, బండమీది సాయన్న, అంజయ్య, ఎం ధర్మరాజు కుర్ర తిరుపతి, బండ మల్లేష్, ఆడెపు మహేష్, నార్ల రమేష్, దేవసాని సత్యం, తాళ్ల పెల్లి శివశంకర్, బొంగని వీరయ్య తదితరులు పాల్గొన్నారు

## ఏకమైన నార్సింగ్ టౌన్ బిఆర్ఎస్ నాయకులు, యువత



**దుబ్బాక (వాయిస్ టుడే):** సిద్దిపేట జిల్లా పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాను సారం నర్సింగ్ టౌన్‌లో ఈరోజు మండల పార్టీ అధ్యక్షులు బాబు. మరియు ఎంపీపీ చిందం సబిత మరియు బిఆర్ఎస్వి నియోజకవర్గ ఇన్చార్జి పాపాన్ని సురేష్ గౌడ్, నార్సింగ్ టౌన్ పార్టీ అధ్యక్షులు విష్ణు , మరియు టౌన్ నాయకుల సహకారముతో, నార్సింగ్ టౌన్ పార్టీ పెద్దల తో బిఆర్ఎస్వి మరియు బి ఆర్ ఎస్ యూత్ మరియు బిఆర్ఎస్ సోషల్ మీడియా కమిటీల సన్నహాక సమావేశం, భవిష్యత్ కమిటీల కార్యచరణ, పార్టీ పెద్దలతో సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో విష్ణు , యోనం లింగారెడ్డి, కుమ్మరి నర్సింలు, రాజేష్, సత్యనారాయణ, తౌర్య నాయక్, రాజేందర్ రబ్బాని, శ్రీపతిరావు, శంకర్ గౌడ్, నవీన్, ప్రదీప్, గ్రామ నాయకులు యువకులు పార్టీ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడమే బడిబాట లక్ష్యం

### సెక్టోరల్ ఆఫీసర్.... నర్సింహారావు



**రఘునాథపల్లి, జూన్ 6, (వాయిస్ టుడే):** ఒకప్పటి మాదిరి గా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచి, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి బడిబాట కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతోందని జనగామ జిల్లా విద్యాశాఖ సెక్టోరి యల్ ఆఫీసర్ నర్సింహారావు తెలిపారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం రఘునాథపల్లి మండలం లోని గోవర్ధనగిరి గ్రామంలో నర్సింహారావు ఆకస్మికంగా పర్యటించి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల బృందం 6వరోజు బడిబాట వివరాలు అడిగి తెలుసుకున్నారు. గోవర్ధనగిరి ప్రధాన కూడలిలో పాఠశాల ఉపాధ్యాయులు ముద్రించిన కరపత్రాలను పంచి, గ్రామ ప్రజలను, యువతను,విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడం ద్వారా అనుభవం గల ఉపాధ్యాయులచే భోధన, ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం, కంప్యూటర్ విద్య, క్రీడా మైదానాలు, ప్రత్యేకమైన తరగతులు, సుదూర ప్రాంతాల విద్యార్థులకు రవాణా భత్యం, మన ఊరు మన బడి ద్వారా డిజిటల్ తరగతులు వంటి తదితర ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాల గురించి వివరించరు. ఈ కార్యక్రమం లో రఘు నాథపల్లి మండల నోడల్ ఆఫీసర్ రఘునందన్ రెడ్డి, పాఠ శాల ప్రధానోపాధ్యాయుడు సంపత్, యస్. యం.సి ఛైర్మన్, ఉపాధ్యాయుల బృందం, ఐ.ఈ.ఆర్.పి-మల్లిఖార్జన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా నరసింహ జన్మదిన వేడుకలు

### ఆశీర్వదించిన ఎమ్మెల్యే చిట్టెం రామన్న.. రోగులకు బెడ్లు పండ్లు పంపిణీ




**మక్తల్ జూన్ 6 (వాయిస్ టుడే):** మక్తల్ మాజీ మార్కెట్ చైర్మన్ పి నరసింహ గౌడ్ జన్మదినవేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు ఈసందర్భం గా్రశ్రీ పడమటి ఆంజనేయస్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి కేక్ కట్ చేసి గజమాల శాలువాతో ఘనంగా సన్మానించి ఆశీర్వదించారు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ ఇంటి దగ్గర జరిగిన జన్మదిన వేడుకల్లోమక్తల్ మాగనూరు కృష్ణ నర్వ ఉట్కూరు మండలాల నుంచి అభిమానులుపెద్ద ఎత్తున తరలివచ్చి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శభాకాంక్షలు తెలియజేశారుఈ కార్యక్రమంలో నారాయణ పేట జిల్లా పరిషత్ చైర్మన్ వనజ ఆంజనేయులుగౌడ్ రాష్ట్రట్రేడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవర మల్లప్ప టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొత్త శ్రీనివాస్ గుప్తా మండల పార్టీ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కావాలి తాయప్ప బిల్డర్ జుట్ల శంకర్ బండారి ఆనంద్ అశోక్ గౌడ్ చెన్నయగౌడ్ సర్పంచులు శ్రీనివాస్ గౌడ్ కురువ హనుమంతు వెంకటేష్ గౌడ్ గాయత్రి అనిల్ కుమార్ బాలు మల్లేష్ జుట్ల మారుతి పూజారి కురుమయ్య గుడిగండ్ల నర్సిరెడ్డి తిరుపతయ్య కానాపురం వెంకటయ్య గౌడ్ మారుతి గౌడ్లతోపాటు వివిధ మండలాలకు చెందిన సర్పంచులు ఎంపీటీసీలు మున్సిపాలిటీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి కాంగ్రెస్‌లో నయా జోష్

## ఎర్రబెల్లిని డీ కొట్టేందుకు ఎర్రం రెడ్డి రెడీ... త్వరలో పాలకుర్తికి ఎర్రం రెడ్డి తిరుపతిరెడ్డి రాక..?

**పాలకుర్తి, జూన్ 06, (వాయిస్ టుడే):** గత కొద్ది కాలంగా పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లేక సతమతమవుతున్న తరుణంలో కార్యకర్తలలో బలం చేకూర పోతుందా అంటే అవుననే అంటున్నాయి రాజకీయ వర్గాలు. పాలకుర్తి చరిత్ర లో కాంగ్రెస్ ఒక బలమైన పార్టీ స్వరాష్ట్ర కళ సహకారం కాకముందు పాలకుర్తిలో కాంగ్రెస్ అత్యంత బలంగా ఉండేది తెలంగాణ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టి కాంగ్రెస్ అటు ఏపీలోనూ ఇటు తెలంగాణలోనూ ప్రజాభిమానాన్ని కోల్పోయి కుదేలైనా మాట వాస్తవమే కానీ ఆ తదనంతరం దేశంలో కాంగ్రెస్ పరిస్థితి పూర్తిగా అట్టడుగు స్థాయికి చేరడంతో ఆ పార్టీ ఎన్నో గుణపాఠలను నేర్చుకోవాల్సిన అవసరం ఏర్పడింది ప్రస్తుతం నాడు ఆంధ్రప్రదేశ్లో ఉన్నప్పుడు కాంగ్రెస్ దక్షిణాన తిరుగులేని పార్టీగా ఒక వెలుగు వెలిగింది. అయితే మరల దక్షిణాన కాంగ్రెస్ జెండా పాతడానికి చాలా బలంగా కృషి చేస్తుంది. ఇదే తరుణంలో టీపీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డిని నియమించడం వంటి ఎన్నో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకొని పార్టీలో ఉన్న సీనియర్ నాయకులలో ఉన్న



అసంతృప్తిని చల్లార్చి పార్టీ పటిష్టతకు అడుగులు వేస్తోంది. ఇక పాలకుర్తి విషయానికొస్తే గతంలో ఇక్కడి నుంచి రెండుసార్లు టిడిపి నుంచి ఒకసారి టిఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచినటువంటి ప్రస్తుత మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అత్యంత బలమైన నేతగా ఉన్న నియోజకవర్గం కాబట్టి ఎర్రబెల్లి లాంటి రాజకీయ నేతను ఢీకొట్టాలంటే బలమైన ప్రత్యర్థి కావాలని కాంగ్రెస్ అధిష్టానం భావిస్తుందట ఇదే తరుణంలో రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడైన కాంగ్రెస్ ఎన్నారై సెల్ కన్వీనర్ అయినటువంటి ఎర్రం రెడ్డి తిరుపతిరెడ్డి లాంటి సామాజిక నేత అయితే బాగుంటుందని భావిస్తుందట. హంగబలం అర్థబలం ఉన్న ఎర్రం రెడ్డి తిరుపతిరెడ్డి బరిలో నిలిపి ఎర్రబెల్లికి సవాల్ విసరాలని రేవంత్ రెడ్డి నిర్ణయించినట్టు సమాచారం. ఎర్రం రెడ్డి తిరుపతిరెడ్డి క్షేత్రస్థాయిలో కనబడినప్పటికీ ఆయన సామాజిక కార్యక్రమాలు చాప కింద నీరుల ప్రవహిస్తూనే ఉన్నాయట మహబూబాబాద్ జనగామ జిల్లాలలో ఆసుపత్రులకు పాఠశాలలకు తగిన వస్తువులు విరాళాలు సమకూరుస్తూ అభివృద్ధికి పాటుపడుతున్నారని రాజకీయ వర్గాలలో ఉన్నటువంటి ప్రచారం ఏది ఏమైనా క్యాడర్ ఉన్నప్పటికీ నాయకుడు లేక సతమతమవుతున్న పాలకుర్తి కాంగ్రెస్ నాయకులకు ఈ వార్త ఒక నయా జోష్ అనే చెప్పాలి. ఎర్రం రెడ్డి తిరుపతిరెడ్డి కూడా అధిష్టానం ఆదేశిస్తే ఎర్రబెల్లి పై పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ఇప్పటికే ఆయా మండలాల్లోని పార్టీ శ్రేణులతో సమాలోచనలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం ఇటీవల ప్రియాంక గాంధీ బహిరంగ సభకు పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు వాహనాలు సైతం సమకూర్చిన విషయం తెలిసిందే.. ఏది ఏమైనా కాంగ్రెస్ పార్టీ పాలకుర్తిలో ఎర్రబెల్లిని ఢీకొట్టేలా ప్లాన్ చేస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో విస్తృత చర్చ జరగడం విశేషం. ఇప్పటికే తన కార్యాచరణను కార్యకర్తలతో పంచుకుంటున్నట్టు విశ్వసనీయ సమాచారం.



## జిల్లాలో పని చేస్తున్న సిబ్బంది సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**వేములవాడ, జూన్ 6 (వాయిస్ టుడే):** జిల్లాలో పనిచేస్తున్న 26 మంది డిస్ట్రిక్ గార్డ్ సిబ్బందికి జంగిల్ ప్యాచ్ డ్రెస్,జంగిల్ షూ,200 హెూం గార్డ్స్ సిబ్బందికి యూనిఫామ్ క్లాత్,షూ అందజేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, జిల్లాలో పని చేస్తున్న సిబ్బంది సంక్షేమానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని,సిబ్బంది ఆరోగ్యం దృష్ట్యా హెల్త్ క్యాంపులు, యోగ క్లాస్‌లు నిర్వహిస్తున్నామని, విధి నిర్వహణతో పాటు ఆరోగ్యంగా ఉండుట కూడా ముఖ్యమని అందరూ ఆరోగ్యం మీద దృష్టి పెట్టాలని అందుకోసం యోగ, వ్యాయామాలు రోజు వారి దినచర్యలో భాగం చేసుకోవాలని అన్నారు.వివిధ బందోబస్తులు నిర్వహించే సమయల్లో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జిలాల్లో పని చేస్తున్న స్పెషల్ ఫోర్స్ (డిస్ట్రిక్ గార్డ్ సిబ్బందికి),హెూమ్ గార్డ్స్ కి యూనిఫామ్ క్లాత్, షూ అందజేయడం జరిగిందని అన్నారు ఆర్.ఐ యాదగిరి, డిస్ట్రిక్ గార్డ్ సిబ్బంది, హెూం గార్డ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## వేములవాడలో బడిబాట




**వేములవాడ జూన్ 6 (వాయిస్ టుడే):** వేములవాడ పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి మండల విద్యాధికారి బన్నాజీ బడిబాట, ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాదికారి మాట్లాడుతు ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, రెండు జతల యూనిఫామ్, మధ్యాహ్న భోజనం, అర్హులైన వారికి ఉపకార వేతనాలు అందిస్తుందని అవగాహన కల్పించారు. అందరూ ప్రభుత్వ ఫాఠశాల లో చేరి సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే




**వేములవాడ, జూన్ 6 (వాయిస్ టుడే):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రైతు బజార్‌లో ఈ నెల 8,9,10 తేదీలలో 'ఫిష్ ఫుడ్ ఫెస్టివల్' నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను మంగళవారం వేములవాడ ఎమ్మెల్యే రమేష్ బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా నిర్వహిస్తున్న ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ లో జిల్లాలోని ప్రజలందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి శివప్రసాద్, మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి పాల్గొన్నారు.

## కర్ని పీహెచ్ సి పరిశీలించిన ఎన్సీడీ పీవో



**మక్తల్ జూన్ 6 (వాయిస్ టుడే):** కర్నే పిహెచ్సి ని డాక్టర్ సౌభాగ్య లక్ష్మి పి ఓ ఎన్ సి డి మేడం సందర్శించారు అన్ని ప్రోగ్రామ్స్ గురించి అడిగి తెలుసుకున్నారు మరియు రికార్డులు తనిఖీ చేశారు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తిరుపతి మరియు డాక్టర్ విరో జ మేడం సూపర్వైజర్ సులోచన ఫార్మసిస్టు రేణుక స్వామి ల్యాబ్ టెక్నీషియన్ శ్రీధర్ కుమార్ స్టాఫ్ నర్స్ జ్యోతి ఏఎన్ఎం చంద్రకళ మరియు ఆశలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## శరవేగంగా సెట్ బ్యాక్ లేని అక్రమ నిర్మాణ పనులు

### నిమ్మకు నీరెత్తినట్టు చూస్తున్న మున్సిపల్ కార్యాలయ సిబ్బంది

**దుబ్బాక( వాయిస్ టుడే):** మున్సిపల్ కార్యాలయ సిబ్బంది కమిషనర్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ అవినీతికి పాల్పడితేనే ఈ విధంగా నిమ్మకు నీరెత్తినట్టు చూస్తూ ఉంటారు ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరవండి ఒక్కసారి ఈ బిల్డింగ్ పనులు వద్దకు వచ్చి పర్మిషన్ తీసుకున్నప్పుడు ఇచ్చిన కొలతలను ఇప్పుడు బిల్డింగ్ నిర్మాణమైనటువంటి కొలతలను ఒక్కసారి కొలిచి చూడండి ధర్మం ఏమిటో న్యాయం ఏమిటో మీకే అర్థమవుతుంది కేవలం రికార్డుల వరకే కొలతలను ఎక్కువగా చూపించి వారి యొక్క ఇంటి ఒరిజినల్ కొలతల ప్రకారం ఇంటి నిర్మాణం జరిగింది అలాగే మెట్ల నిర్మాణం కూడా ఇంకా ఎక్కువగా రోడ్డుకు జరిగింది అంటే అధికారులు వెంటనే స్పందించి ఇట్టి సెట్ బ్యాక్ లేని రోడ్డును ఆక్రమించుకొని కడుతున్న నిర్మాణాన్ని కూల్చివేసి చట్టపరమైన రూల్స్ ప్రకారం ఆ యొక్క నిర్మాణాన్ని కొనసాగించవలసినదిగా అధికారులందరికీ మరి ఒక్కసారి విజ్ఞప్తి చేస్తున్నాను ఇప్పటికైనా ఇలాంటి చర్యలు తీసుకోకపోతే నేను చట్ట ప్రకారంగా ఇంకా ముందుకు కొనసాగాల్సి ఉంటుంది.

## ఆరోగ్య కేంద్రంలో పేషెంట్స్‌కి పండ్ల పంపిణీ




**కరీంనగర్, జూన్ 06, (వాయిస్ టుడే):** గంగాధర సింగిల్ విండో చైర్మన్ దూలం బాలగౌడ్ హేమలత గార్ల దంపతుల పెళ్లిరోజు సందర్భంగా గంగాధర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పేషెంట్స్‌కి పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, చొప్పదండి నియోజకవర్గ యూత్ వైస్ ప్రెసిడెంట్ పెంచాల చందు, నాయకు లు తాళ్ల సురేష్, అజీమ్, గంగాధర శ్రీకాంత్, మహేందర్, నవీన్ పాల్గొన్నారు.

# ఆదిపురుష్ మా అదృష్టం: ప్రభాస్

## తిరుపతిలో పెళ్లి.. ఏడాదికి రెండు మూడు సినిమాలు చేస్తా





'ఏడు నెలల క్రితం 'ఆదిపురుష్' ట్రైలర్‌ను నా ఫ్యాన్స్ కోసం త్రీడీలో చూపించమని, వారి రెస్పాన్స్ చూడమని ఓం రౌత్‌తో చెప్పాను. ఫ్యాన్స్ చూపిన ధైర్యం, ప్రోత్సాహమే మమ్మల్ని ముందుకు నడిపించింది. నిజానికి 'ఆదిపురుష్'ను సినిమా అనకూడదు. ఇది రామాయణం. ఈ సినిమా చేయడం మా అదృష్టం" అని ప్రభాస్ అన్నారు. ప్రభాస్ హీరోగా ఓం రౌత్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'ఆదిపురుష్'. రామాయణం ఆధారంగా రూపొందిన ఈ చిత్రంలో రాముడి పాత్రలో ప్రభాస్, జానకిగా కృతీ సనన్, లక్ష్మణుడిగా సన్నీ సింగ్, హనుమంతునిగా దేవ దత్తా, లంకేశ్వరుడిగా సైఫ్ అలీఖాన్ నటించారు. భూషణ్‌కుమార్, క్రిషణ్ కుమార్, ఓం రౌత్, ప్రసాద్ సుతార్, రాజేష్ నాయర్ వంశీ, ప్రమోద్‌లు నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 16న విడుదల కానుంది. ఈ సందర్భంగా మంగళవారం తిరుపతిలో జరిగిన 'ఆదిపురుష్' సినిమా ప్రీ రిలీజ్ వేడుకలో ఇంకా ప్రభాస్ మాట్లాడుతూ "ఓ సందర్భంలో 'రామాయణం' చేస్తున్నావా? అని చిరంజీవిగారు అడిగారు. అవును.. సార్ అన్నాను.. 'అది నిజంగా అదృష్టం. అందరికీ దొరకదు. నీకు దొరికింది' అన్నారు. 'ఆదిపురుష్' వేడుకకు వచ్చిన చినజీయర్ స్వామిగారికి, టీటీడీ ఛైర్మన్ సుబ్బారెడ్డిగారికి, తిరుపతి పోలీసులకు థ్యాంక్స్. స్టేజ్ మీద తక్కువగా మాట్లాడి, ఎక్కువగా సినిమాలు చేస్తాను. ఏడాది రెండు మూడు సినిమాలు చేస్తాను" అన్నారు. పెళ్లి గురించి అభిమానులు అడగ్గా. "పెళ్లా.. ఎప్పుడైనా.. తిరుపతిలోనే చేసుకుంటాలే..." అని నవ్వుతూ సమాధానమిచ్చారు ప్రభాస్.

త్రిదండి చినజీయర్ స్వామీజీ మాట్లాడుతూ.. "రామాయణంలో ఉండే అరణ్యకాండ, యుద్ధకాండలో ఉన్న ప్రధానమైన కథను చరిత్రగా లోకానికి అందించాలనే ఆశతో ఈ సినిమా చేస్తున్నామని చెప్పారు. ఇంతకంటే ఈ లోకానికి మహోపకారం ఉండదు. రాముడి పాత్రలో సమాజానికి మళ్లీ ఓ కొత్త ఆధ్యాత్మిక చైతన్య తరంగాన్ని అందిస్తున్న ప్రభాస్‌గారికి, సీతగా చేసిన కృతీ సనన్, దర్శకుడు ఓం రౌత్ అండ్ టీమ్‌కు, ముఖ్యంగా 'జై శ్రీరామ్' మంత్రాన్ని పాడిన అజయ్, అతుల్‌కు బ్లెస్సింగ్స్. జై శ్రీరామ్" అన్నారు.

మరో ముఖ్య అతిథి టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. "రామాయణంలో కొన్ని ప్రధాన ఘట్టాలను తీసుకుని 'ఆదిపురుష్' సినిమా నిర్మించడం జరిగింది. మన భారతదేశ చిత్రపరిశ్రమకు ఇంకా గొప్ప పేరు తీసుకువచ్చే విధంగా ఈ సినిమాని చిత్రీకరించారు. హాలీవుడ్‌లో 'టైటానిక్', 'అవతార్' వంటి భారీ గ్రాఫిక్స్ సినిమాలు వచ్చాయి. ఆ స్థాయిలో గతంలో ప్రభాస్ నటించిన 'బాహుబలి' మన తెలుగు పరిశ్రమకే కాకుండా భారత చిత్రపరిశ్రమకే ఎంతో కీర్తి తెచ్చింది. ఆ తర్వాత 'ఆదిపురుష్' కూడా భారీ గ్రాఫిక్స్‌తో అదే స్థాయిలో రూపొందింది. మన భారతదేశ చరిత్రకు రామాయణం, మహాభారతం.. ఈ రెండూ గొప్ప ఇతిహాసాలు. అటు వంటి రామాయణంలోని కొన్ని ఘట్టాలను తీసుకుని ఆధునిక టెక్నాలజీతో ఈ 'ఆదిపురుష్'ని చేయడం అనేది గొప్ప కార్యక్రమం. ముఖ్యంగా యువతీ యువకులకు ఆదర్శంగా ఉండేలా, వారికి కళ్లకు కట్టేలా ఇలాంటి గొప్ప సినిమా నిర్మించినందుకు నటీనటులు, సాంకేతిక నిపుణులకు ప్రత్యేక అభినందనలు. కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో రామాయణం ఆధారంగా రూపొందిన ఈ సినిమా గొప్ప విజయం సాధించాలని కోరుకుంటున్నాను" అన్నారు.

ఓం రౌత్ మాట్లాడుతూ.. "తన తండ్రి కోసం భూషణ్‌కుమార్ ఇలాంటి భారీ చిత్రాన్ని నిర్మించారు. తనకు మాత్రమే కాదు.. నాక్కూడా ఇది చాలా ముఖ్యమైన సినిమా. ఇక డార్లింగ్ (ప్రభాస్) లేకపోతే ఈ సినిమా చేయడం నాకు సాధ్యం అయ్యేది కాదు. 'ఆదిపురుష్' చేశామంటే అది మన డార్లింగ్ వల్లే. 'ఆదిపురుష్' నా సినిమానో, మీ సినిమానో, డార్లింగ్ సినిమానో కాదు.. ఇది భారతీయ సినిమా. రామాయణం కథ ఎక్కడ జరుగుతుంటే అక్కడికి హనుమంతులు వస్తారని మా అమ్మగారు చెప్పారు. ప్రపంచంలో ఎక్కడైనా ఎప్పుడైనా ఏ థియేటర్లో అయినా 'ఆదిపురుష్' షో ప్రదర్శితమవుతుంటే అక్కడ ఓ సీటును ఖాళీగా ఉంచాలని నిర్మాతలను, డిస్ట్రిబ్యూటర్స్‌ను కోరుతున్నాను. ఎందుకంటే హనుమాన్ వచ్చి చూస్తారు (భావోద్వేగం తో..). ఆశీర్వదిస్తారు" అన్నారు. భూషణ్‌కుమార్ మాట్లాడుతూ "రాముడి సినిమా చేయాలనే మా నాన్న గుల్షన్‌కుమార్‌గారి కల ఓం రౌత్‌గారితో నెరవేరింది. రామాయణాన్ని నిర్మించినందుకు మా నాన్న గర్వపడతారు. ఈ సినిమాని ఓం చూపించిన విధానం అద్భుతం. ఇవాళ ఎమోషనల్ అవుతున్నాను. ఎందుకంటే ఇది సినిమా కాదు.. ఒక ఎమోషన్. మా నాన్నగారే నాకు రాముడు" అన్నారు.

# కథే హీరో: వీజే సన్నీ



"హీరోగా కాదు.. ఓ ఆర్టిస్టుగా కెరీర్‌లో ముందుకు వెళ్లాలనుకుంటున్నాను. కథ నచ్చితే విలన్ పాత్ర చేసేందుకు కూడా సిద్ధమే" అన్నారు వీజే సన్నీ. సప్తగిరి, వీజే సన్నీ హీరోలుగా డైమండ్ రత్నబాబు దర్శకత్వంలో రూపొందిన సినిమా 'అన్‌స్టాపబుల్'. రజిత్ రావు నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 9న విడుదల కానుంది. ఈ సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వీజే సన్నీ మాట్లాడుతూ.. "బిగ్‌బాస్' నుంచి బయటకు వచ్చిన తర్వాత చాలా అవకాశాలు వచ్చాయి. ముప్పైకి పైగా మాస్ కథలు విన్నాను. కానీ నాకు మాత్రం కామెడీ, థ్రిల్లర్, హారర్ బ్యాక్‌డ్రాప్‌లోని సినిమాలంటే ఇష్టం. డైమండ్ రత్నబాబుగారు చెప్పిన 'అన్‌స్టాపబుల్' కథ వింటున్నంత సేపు నవ్వుతూనే ఉన్నాను. దీంతో ఈ సినిమా చేయడానికి అంగీకరించాను. నేను కథనే హీరోగా నమ్ముతాను. ఈ సినిమా కథ బాగుంది. ఈ సినిమా ఆడియన్స్‌కు బోర్ కొట్టదని గ్యారంటీ ఇవ్వగలను. ఈ చిత్రంలో కోహినూర్ కల్యాణ్ పాత్రలో నేను, జిలానీ రామ్‌దాస్ పాత్రలో సప్తగిరిగారు పోటాపోటీగా నటించాం. డబ్బు కారణంగా అనుకోని పరిస్థితుల్లో చిక్కుకున్న కల్యాణ్, రామ్‌దాస్ ఎలా బయటపడ్డారు అన్నదే ఈ చిత్రకథ" అన్నారు.

# భారతీయుడికి విలన్?



ఎస్.జె. సూర్యలో దర్శకుడు (తెలుగులో 'ఖుషి నాని, పులి'), హీరో (తమిళంలో పలు చిత్రాలు), విలన్ (తెలుగు 'స్పైడర్') ఉన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం రెండు మూడు చిత్రాల్లో విలన్‌గా నటిస్తున్నారు సూర్య. వాటిలో శంకర్ దర్శకత్వంలో రామ్‌చరణ్ హీరోగా రూపొందుతున్న 'గేమ్ చేంజర్' ఒకటి. మరొకటి 'ఇండియన్ 2' అని సమాచారం. అయితే 'ఇండియన్ 2' గురించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. హీరో కమల్‌హాసన్, దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం 'ఇండియన్ 2'. 1996లో వీరి కాంబినేషన్‌లో వచ్చిన 'ఇండియన్' సినిమాకు ఇది సీక్వెల్. కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో సిద్ధార్థ్, రకుల్‌ప్రీత్ సింగ్, బాబీ సింహా, ప్రియా భవానీ శంకర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమాకి సంబంధించిన ఓ షెడ్యూల్ చెన్నైలో ముగిసింది. కాగా నెక్ట్స్ షెడ్యూల్‌ను అమెరికాలో ప్లాన్ చేసింది చిత్రయూనిట్. దాదాపు పది రోజుల పాటు ఈ షెడ్యూల్ జరగనుంది.

# పాటల పనిలో...



మాస్, రొమాంటిక్, మెలోడి... ఇలా నితిన్ సినిమాకి సందర్భానికి తగ్గ ట్యూన్లు చేయించుకునే పని మీద బిజీగా ఉన్నారు వెంకీ కుడుముల. ట్యూన్ కట్టే పని మీద జీవీ ప్రకాశ్, పాట రాసే పని మీద కాసర్ల శ్యామ్ ఉన్నారు. ఇదంతా నితిన్, రష్మికా మందన్నా జంటగా వెంకీ కుడుముల దర్శకత్వంలో నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మిస్తున్న చిత్రం కోసమే. చిత్ర సంగీతదర్శకుడు జీవీ ప్రకాశ్‌కుమార్ ఆధ్వర్యంలో చెన్నైలో మ్యూజిక్ సిట్టింగ్స్ ఆరంభమయ్యాయి. రాజేంద్ర ప్రసాద్, వెన్నెల కిశోర్ కీలక పాత్రలు చేస్తున్న ఈ చిత్రానికి కెమెరా: సాయి శ్రీరామ్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: హరి తుమ్మల, లైన్ ప్రొడ్యూసర్: కిరణ్ బళ్లపల్లి.

# చలో మైసూర్



ఒక పాట, ఒక పవర్‌ఫుల్ ఫైట్ కోసం రామ్, శ్రీలీల, బోయపాటి అండ్ టీమ్ మైసూర్ వెళ్లారు. ఈ సందర్భంగా మైసూర్‌లో రామ్, శ్రీలీల సెల్ఫీలు దిగి, సందడి చేశారు. రామ్, శ్రీలీల జంటగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో ఓ చిత్రం రూపొందుతున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి సంబంధించిన ఒక యాక్షన్ సీక్వెన్స్, ఒక పాటను మైసూర్‌లో చిత్రీకరించడానికి ప్లాన్ చేశారు. మంగళవారం ఆరంభమైన ఈ షెడ్యూల్ ఈ నెల 15 వరకు సాగుతుంది. ఈ షెడ్యూల్‌తో ఒక్క పాట మినహా సినిమా పూర్తవుతుంది. పవన్ కుమార్ సమర్పణలో శ్రీనివాసా చిట్టూరి నిర్మిస్తున్న ఈ చిత్రం అక్టోబర్ 20న రిలీజ్ కానుంది.


## ఇక షురూ

# 'గుంటూరు కారం' మళ్లీ షురూ

అంటున్నారు మహేశ్‌బాబు. 'అతడు', 'ఖలేజా' చిత్రాల తర్వాత హీరో మహేశ్‌బాబు, దర్శకుడు త్రివిక్రమ్ కాంబినేషన్‌లో రూపొందుతున్న తాజా చిత్రం 'గుంటూరు కారం'. ఎస్. రాధాకృష్ణ నిర్మిస్తున్న చిత్రం ఇది. ఇందులో పూజా హెగ్డే, శ్రీ లీల హీరోయిన్లుగా నటిస్తున్నారు. కాగా ఈ సినిమా కొత్త షెడ్యూల్ ఈ నెల 12న హైదరాబాద్‌లో ప్రారంభం కానుందని ఫిల్మ్‌నగర్ టాక్. ఈ షెడ్యూల్ దాదాపు నెల రోజులకు పైగా ఉంటుందట. ఈ షెడ్యూల్‌లో సినిమాలోని ప్రధాన తారాగాణం పాల్గొంటారని సమాచారం. 'గుంటూరు కారం' చిత్రం జనవరి 13న విడుదల కానుంది.



# వాస్తవ ఘటనతో...



గ్రామీణ నేపథ్యంలో రూపొందిన చిత్రం 'భీమదేవరపల్లి బ్రాంచి'. డా. బత్తిని కీర్తిలతా గౌడ్, రాజా నరేందర్ చెట్లపెల్లి నిర్మించిన ఈ చిత్రంలో 'బలగం' ఫేమ్ సుధాకర్ రెడ్డి, అంజి వల్గమాన్, సాయి ప్రసన్న, అభి, రూప ప్రధాన పాత్రల్లో నటించారు. రమేష్ చెప్పాల రచన%--%దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం మైత్రీ మూవీస్ ద్వారా ఈ నెల 23న విడుదల కానుంది. "ఒక మారుమూల గ్రామంలో జరిగిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం అయింది. ఆ ఘటన ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందించాం. కథలోని నేటివిటీ మిస్సవకూడదని పూర్తిగా థియేటర్ %--% ఆర్గానిక్ నటీనటులనే ఎంపిక చేసుకుని ఈ చిత్రం తీశాం. గ్రామీణ నేపథ్యంలో అత్యంత సహజమైన పాత్రలతో నవ్విస్తూనే భావోద్వేగానికి గురి చేసేలా ఈ సినిమా ఉంటుంది. ఈ సినిమా కంటెంట్ నచ్చి మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ రిలీజ్ చేయడానికి ముందుకు వచ్చింది" అని చిత్ర యూనిట్ పేర్కొంది.

# భగత్ సింగ్ కోసం భారీ సెట్



పవన్ కల్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'ఉస్తాద్ భగత్‌సింగ్'. శ్రీలీల కథానాయిక. హరీశ్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. ఈ చిత్రం కోసం హైదరాబాద్‌లో కళా దర్శకుడు ఆనంద్ సాయి నేతృత్వంలో ఓ భారీ సెట్‌ని తీర్చిదిద్దుతున్నారు. తదుపరి షెడ్యూల్ ఈ సెట్‌లోనే జరగబోతోంది. ఇక్కడే పవన్ కల్యాణ్, శ్రీలీల, ఇతర తారాగణంపై కీలక సన్నివేశాల్ని తెరకెక్కించడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇటీవల 'ఉస్తాద్..' గ్లిమ్స్‌ని విడుదల చేశారు. ఈ ప్రచార చిత్రానికి మంచి స్పందన వస్తోంది. 'గబ్బర్ సింగ్' తరవాత పవన్ – హరీశ్ కాంబోలో రూపుదిద్దుకొంటున్న చిత్రమిది. అందుకే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. రామ్–లక్ష్మణ్ తీర్చిదిద్దిన యాక్షన్ సన్నివేశాలు ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని చిత్రబృందం చెబుతోంది. సంగీతం: దేవిశ్రీ ప్రసాద్.

# ఇక కామెడీ సినిమాలే తీస్తా



రచయితగా మంచి పేరు తెచ్చుకొన్న 'డైమండ్' రత్నబాబు... 'బుర్రకథ'తో దర్శకుడిగా మారారు. ఆ తరవాత 'సన్నాఫ్ ఇండియా' తెరకెక్కించారు. ఇప్పుడు 'అన్‌స్టాపబుల్' అంటూ నవ్వులు పంచడానికి రెడీ అయ్యారు. విజె.సన్ని, సప్తగిరి కథానాయకులుగా నటించిన ఈ చిత్రం శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సందర్భంగా రత్నబాబు చెప్పిన 'అన్‌స్టాపబుల్' కబుర్లు. "నా బలం కామెడీ. 'సీమశాస్త్రి', 'పిల్లా నువ్వులేని జీవితం'లాంటి సినిమాలు నాకు మంచి పేరు తీసుకొచ్చాయి. దర్శకుడిగా నేను సీరియస్ కథల్ని ఎంచుకొన్నాను. అందుకే సరైన ఫలితాలు రాలేదు. ఆ తప్పు ఈసారి చేయలేదు. రెండుగంటల పాటు ప్రేక్షకుల్ని నవ్వించాలన్న ఉద్దేశంతోనే 'అన్‌స్టాపబుల్' సినిమా తీశా. ఇకపై కామెడీ సినిమాలే చేస్తా" "కామెడీ సినిమాలకు కథ అవసరం లేదనుకొంటారు. కానీ ఈ సినిమా అలా ఉండదు. ప్రతి పది నిమిషాలకూ ఓ కొత్త పాత్ర వస్తూనే ఉంటుంది. చివరికి ఆ పాత్రలన్నీ కనెక్ట్ అవుతాయి. ఏ పాత్రా వృథా కాదు. సినిమా మొత్తం చూశాక కామెడీతో పాటుగా స్క్రీన్‌ప్లే గురించి కూడా మాట్లాడుకొంటారు. చిత్రసీమలోని హాస్యనటులంతా ఈ సినిమాలో ఉన్నారు. ఒక్క బ్రహ్మానందంగారిని మిస్ అయ్యాం. మా ప్రీ రిలీజ్ ఫంక్షన్‌కి ఆయన వచ్చి ఆశీర్వదించారు. దాంతో ఆ లోటు తీరిపోయింది". "ప్రతి రచయితలోనూ దర్శకుడు ఉంటాడు. ప్రతీ దర్శకుడిలోనూ రచయిత ఉంటాడు. తమిళనాట కథలు రాసేవాళ్లకే దర్శకులుగా అవకాశాలు ఇస్తున్నారు. ఇక్కడా ఆ ట్రెండ్ మొదలైంది. రచయితలంతా దర్శకులైతే మంచి కథలు వస్తాయని నా నమ్మకం. యువ రచయితలకు నేను ఇచ్చే సలహా కూడా ఇదే".